
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com




ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 113 | 19 గురువారం, మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




## 2029లోనే తెలంగాణ
# అసెంబ్లీ ఎన్నికలు




- మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం
- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

## చేసిందీ..చేయబోయేది
# స్పష్టం చేశాం




- గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం
- తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం
- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం

## నిర్వాసితులకు రూ.226
# కోట్ల చెక్కు అందచేత




- అనుకున్న సమయానికి పోలవరం పూర్తి
- గత పాలకుల తీరుతో ప్రాజెక్టులో జాప్యం
- నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం

## మూసీ ప్రక్షాళన పేరుతో
# లక్షన్నరకోట్ల దోపిడీ

- డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా
- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్




## బడ్జెట్‌లో బిసిలకు
# 50శాతం కేటాయింపు


### ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

### అసెంబ్లీలో మాజీమంత్రి తలసాని

**హైదరాబాద్,మార్చి18నేషనలిస్ట్ వాయిస్**

జనాభా లో 50 శాతం ఉన్న బీసీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు.

వివరాలు 2లో



## మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో
# వాదోపవాదాలు




- మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆర్ఎస్
- రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డ భట్టి
- డిపిఆర్ సిద్ధం చేశామన్న మంత్రి శ్రీధర్ బాబు

## యూరియా యాప్‌తో రైతులకు నానా యాతన

### అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల

**హైదరాబాద్,మార్చి18 నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ సర్కారు యూరియా యాప్ పేరుతో రైతులను వేధిస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్రంలో 50 శాతం మంది రైతుల దగ్గర స్మార్ట్‌ఫోన్‌లు లేవని, ఇక స్మార్ట్ ఫోన్‌లు ఉన్న 50 శాతం మందిలో కూడా 50 శాతం మందికి యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలియదని అన్నారు. ఇలా మొత్తంగా 75 శాతం మంది రైతులు యూరియా యాప్‌తో ఇబ్బందులు పడుతున్నారని వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. వారంతా మీ సేవా కేంద్రాలకు పోయి యూరియా బుక్ చేయించుకోవాల్సి వస్తున్నదని తెలిపారు.

వివరాలు 2లో



# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి18నేషనలిస్ట్ వాయిస్**

మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# బడ్జెట్‌లో బిసిలకు 50శాతం కేటాయింపు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్‌లు అయిపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం క్రింద అర్హులైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్దత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్దత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీ సమస్యల పై కాంగ్రెస్ పార్టీలోని బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

# నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత

మొదటిపేజీ తరువాయి

**అమరావతి,మార్చి18నేషనలిస్ట్ వాయిస్**

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మొదటిపేజీ తరువాయి

# యూరియా యాప్‌తో రైతులకు నానా యాతన

## అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల

ఆ తర్వాత మరో రోజు వెళ్లి యూరియా తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా రెండు రోజులు సమయం రైతుకు వృథా అవుతున్నదని చెప్పారు. ఇక ఒక దఫాలో 5 బస్తాల కంటే ఎక్కువ యూరియా ఇవ్వడంలేదని స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. దాంతో మూడు నాలుగు ఎకరాల్లో మక్క పంట వేసిన రైతు మూడు దఫాల్లో రెండేసి రోజుల చొప్పున మొత్తం ఆరు రోజులు యూరియా కోసం తిరగాల్సి వస్తున్నదని చెప్పారు. మండలానికి ఒక్క కేంద్రంలో మాత్రమే యురియా ఇస్తుండటంతో చాలా గ్రామాల రైతులు ఎక్కువ దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు. కాబట్టి మండలానికి ఒక్కచోట మాత్రమే కాకుండా ఎక్కువచోట్ల యూరియా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. దఫాకు 5 బస్తాల పరిమితిని ఎత్తేసి, రైతు వేసిన పంటకు ఎంత యూరియా అవసరమో అంతా ఒకేసారి ఇవ్వాలన్నారు.

# చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి18నేషనలిస్ట్ వాయిస్**

గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతీపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసన సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ.1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీలో కేసీఆర్ తన విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసుకున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ- ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసింహారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసింహారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని చెప్పుకొచ్చారు. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించిన ఒక పాలసీ డాక్యుమెంట్‌ను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా..? చూశారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

మొదటిపేజీ తరువాయి

# మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

**హైదరాబాద్,మార్చి18నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ అసెంబ్లీ వేదికగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలోని పేదల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం రాజకీయ లబ్ది కోసం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. మూసీ నిర్వాసితుల పునరావాసంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బాధితులకు అదే ప్రాంతంలో అత్యాధునిక అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కానీ నిర్వాసితులు మురికి కూపంలోనే మగ్గిపోవాలని బీఆర్ఎస్ కోరుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కేవలం నదిని శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చేలా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మొదటి దశ డీపీఆర్ తయారైందని చెప్పారు. అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7000 కోట్లుగా చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశముందన్నారు. తుది ఎన్యుమరేషన్ కొనసాగుతోందని చెప్పారు. బఫర్ జోన్‌లో ఉన్నవారికి టీడీఆర్ ఇస్తామని.. 2013 చట్టం ప్రకారం అవసరమైన భూసేకరణ, సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడతామని మంత్రి వివరించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం సంతృప్తిగా లేదన్నారు. 'డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని జనవరిలో చెప్పారు. పాకిస్థాన్‌లో నిషేధించిన కంపెనీకి అవకాశం ఇచ్చారు. డీపీఆర్‌ను సభ ముందు పెట్టాలి. రుణానికి ఏడీబీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు గతంలో సభలో మంత్రి తెలిపారు. కానీ.. డీపీఆర్ ఇవ్వలేదని.. రుణం మంజూరు చేయలేదని ఏడీబీ స్పష్టం చేసింది. సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారా రూ.16వేల కోట్లతో అయ్యే ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రూ.లక్షన్నర కోట్లు అని చెప్పారు. మొదటి దశ రూ.7వేల కోట్లు అంటున్నారు.. ఇంకా ఎన్ని దశలు ఉంటాయి? ఎన్ని నివాసాలు కూలుస్తారు? మంత్రి 1,435 నిర్మాణాలు అన్నారు.. గెజిట్‌లో 10వేల నిర్మాణాలు అని పేర్కొన్నారు. వీటిలో ఏది కరెక్ట్?. మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. అందులో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం.'అని కేటీఆర్ ప్రశ్నించారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. మూసీ ప్రాక్టుపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కేటీఆర్ తెలిపారు. 'ప్రభుత్వం దగ్గర నిధులు లేవు.. ప్రణాళికలు లేవు. ఏడీబీ రుణం ఇవ్వలేదు. రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి మేం వ్యతిరేకం. ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

**న్యూఢిల్లీ,మార్చి18నేషనలిస్ట్ వాయిస్**

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# త్రాగునీటి సమస్యపై ఎమ్మెల్యే సమీక్ష!!

అధికారులకు చెమటలు పట్టించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి!!

మున్సిపల్ అధికారులపై ఆగ్రహం!!

డ్యూటీ చేయండి లేకుంటే సెలవు పై వెళ్లిపోండి!!

హాజరైన విద్యుత్ శాఖ అధికారులు,మిషన్ భగీరథ పథకం అధికారులు

పాత పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు

చిన్న చిన్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలి

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఎండాకాలంలో త్రాగునీటి సమస్య విద్యుత్ సమస్య తలెత్తకుండా అధికారులు నిరంతరం కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. త్రాగునీటి సరఫరా లో ఎదురవుతున్న ఇబ్బందులను సమస్యలపై సంబంధిత త్రాగునీటి సరఫరా అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల తరబడి కొనసాగిన ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే పలు విషయాలపై చర్చించి అధికారుల పనితీరుపై చెమటలు పట్టించారు. విద్యుత్ సరఫరా తాగునీటి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదని హెచ్చరించారు.ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలోని తాగునీటి సరఫరాపై వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎండాకాలం దృష్ట్యా త్రాగునీటి సమస్య విద్యుత్తు సమస్య తో పాటు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు.రామన్ పాడు, ఎర్రగట్టు, కానాయపల్లి, గుంపుగట్టు ల నుంచి సరఫరా అయ్యే నీటి వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడినట్లు ఆయన గుర్తించారు. రామన్ పాడు తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలకు సంబంధించి ఎప్పుడు సమస్యలనప్పుడే పరిష్కరించాలని సూచించారు.విద్యుత్ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ తిరుపతయ్య ను ఆదేశించారు.మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు.మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాకు అసలు నియమించిన 74 మంది ఉద్యోగస్తులు ఇతరత్రా పనులు చేస్తున్నారని వారిని వెంటనే ఆ పనుల నుంచి తప్పించి కేవలం తాగునీటి సరఫరా పనిని అప్పగించారని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వాటర్ లైన్ మెన్ ల తో మాట్లాడి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. పట్టణంలోని కాలనీలలో గల నల్లాలకు ఆఫ్ ఆన్ నియంత్రిక లేకపోవడంతో తాగునీరు వృధా అవుతుందని లైన్మెన్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.దాదాపు 200 బోర్లు ఉన్నాయని అందులో కొన్నిట్లలో మోటర్లు లేక నిరుపయోగ ఉన్నాయని ప్రతి బోర్డు వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.బుగ్గపల్లి తండా, గుంపుగట్టు వద్ద ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సూచించారు.మున్సిపాలిటీలో కావలసినంత మాన్ పవర్ పెంచుకోవాలని ఎక్కడ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు.అధికారులు ప్రతిరోజు జరిగే రోజువారి







వివరాలను మున్సిపల్ చైర్మన్ కి ప్రతిరోజు వివరించాలని అదేవిధంగా ప్రత్యేక సమయం కేటాయించుకుని పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారం సూచించారు.పని చేయాలనుకుంటే పాత పద్ధతులు మానుకోవాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది మాత్రం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో తాగునీటి సమస్యలన్నీ పరిష్కారం అవ్వాలని అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, బండారు అరుణ జ్యోతి, 11వ వార్డు కౌన్సిలర్ స్వాతి హరిబాబు,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో బోర్ వెల్ మరమ్మతులు చేపించిన సర్పంచ్

- సపవత్ సరస్వతి రాందాస్ నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 18**

బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలోగల అంగన్వాడీ కేంద్రంలో చేతిపంపు (బోరింగు) పనిచేయడం లేదని అంగన్వాడి టీచర్ సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ దగ్గరుండి బోర్ వెల్ మరమ్మతులు చేపించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ మన పంచాయతీలో ఉన్న అన్ని సమస్యలు విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, గ్రామ నాయకుడు గంగావత్ చందర్రావు తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి కే.రాజు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 18.**



తెలంగాణ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయం అందించేందుకు అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద కొత్తగా నమోదు చేసుకునే దరఖాస్తులను నేటి నుండి స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద భూభారతి పోర్టల్ ద్వారా 28 ఫిబ్రవరి 2026 వరకు పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు అర్హులుగా పేర్కొన్నారు.అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుల సమర్పణకు మార్చి 25, 2026 చివరి తేదీగా నిర్ణయించబడిందన్నారు.రైతులు తమ దరఖాస్తులతో పాటు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, రైతు భరోసా అప్లికేషన్ ఫామ్ తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు.గడువు తేదీ లోపు దరఖాస్తులు సమర్పించి పథకం ప్రయోజనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి కే.రాజు రైతులకు విజ్ఞప్తి చేశారు.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు - బానోత్ హరిప్రియ నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 18.**



నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ప్రజలకు,పార్టీ శ్రేణులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యవసాయ రంగంగా పరిగణించే ఈ ఉగాది పండుగ రైతన్న జీవితంలో సుఖసంతోషాలతో జీవిస్తూ,పచ్చని పాడిపంటలతో ఇల్లందు నియోజకవర్గ రైతాంగం వర్ధిల్లాలని కోరారు.శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సంవత్సరం ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ ఇంట సుఖసంతోషాలు వెలివేరుస్తూ భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్పి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 18.**

బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు బుధవారం పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎక్కడ ఏ సమస్య లేకుండా చూడాలని అధికారులను కోరారు.పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ తావు లేకుండా చూడాలని,పటిష్టంగా పరీక్షలు జరపాలని పరీక్ష కేంద్రం అధికారులను డిఎస్పి ఆదేశించారు.పరీక్ష కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.



## అసెంబ్లీలో గర్జించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

రైతు సమస్యలు, రోడ్ల దుస్థితి, పోలీస్ అక్రమాలపై ప్రభుత్వంపై నిప్పులు

**హైదరాబాద్ /హుజురాబాద్ మార్చి 18 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై గట్టిగా గళమెత్తారు. నియోజకవర్గంలోని రైతుల కష్టాలు, పెండింగ్ రోడ్డు పనులు మరియు పోలీస్ అధికారుల తీరుపై ఆయన ఘాటు విమర్శలు చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

**పంట నష్టం తక్షణ సాయం:**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జమ్మికుంట, వీణవంక మండలాల్లో సుమారు 1000 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. జమ్మికుంటలో 500 ఎకరాలు, వీణవంకలో 500 ఎకరాల పంట నష్టం జరిగినట్లు పేర్కొంటూ బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**రోడ్ల దుస్థితి నిలిచిపోయిన పనులు:**


వీణవంక మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన 30 కోట్ల రూపాయల ఆర్&బి రోడ్డు పనులు మూడేళ్లు గడిచినా పూర్తికాకపోవడంపై ఆయన మండిపడ్డారు. కోర్కల్ గ్రామం వద్ద నిలిచిపోయిన రోడ్డు పనుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాచపల్లినాగంపేట రోడ్డును యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలని కోరారు. అలాగే 8 వేల ఎకరాలకు సాగునీరు అందించే రూ. 70 కోట్ల కలువల ప్రాజెక్ట్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు.

**పోలీస్ వ్యవస్థపై సంచలన ఆరోపణలు:**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వ వాహనాన్ని (టీూ 09 దీూ 4195) హైదరాబాద్‌లో వ్యక్తిగత అవసరాలకు వాడుతున్నారని, ఇద్దరు కానిస్టేబుళ్లను ప్రైవేట్ డ్రైవర్లుగా వినియోగిస్తున్నారని ఆరోపించారు. రికార్డుల్లో కరీంనగర్‌లో డ్యూటీలో ఉన్నట్లు చూపిస్తూ, అమీర్‌పేట్‌లోని ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌లలో వారు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఎలగందుల ఫైరింగ్ రేంజ్ ఘటనలో మహిళ గాయపడినా బాధ్యులపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

**అధికారుల తీరుపై ఆగ్రహం:**

జిల్లా కలెక్టర్, సీపీ కనీసం ప్రజాప్రతినిధుల ఫోన్లకు కూడా స్పందించడం లేదని, ఇలాగైతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాలపై మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటినీ ప్రభుత్వం నోట్ చేసుకుని తక్షణ పరిష్కారం చూపాలని స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు.



## నాటు సారా స్థావరల పై ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారుల దాడులు

**నెక్కొండ 18 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం హరిచంద్ తండా లో నాటు సారా తయారు చేస్తున్నారన్న సమాచారముతో నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నెక్కొండ సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది తో హరిచంద్ తండా లో దాడులు నిర్వహించి రాజావతు రాము, జాటోతు కిట్టయ్య, జాటోతు బిక్షపతి అనే ముగ్గురు వ్యక్తులు తమ ఇంటి వద్ద బహిరంగంగా నాటు సారా తయారు చేసే 2,000 లీటర్ల బెల్లం పానకం, 50 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 20 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తుల పై కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న మొత్తాన్ని నర్సంపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ నాటు సారా తయారు చేసిన, అమ్మిన, తరలించిన, బెల్లం, పట్టిక దొరికిన అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో ప్రజలు తమకు సహకరించి సమాచారం అందించాలని అన్నారు




## మాదిగ పూర్వికుల సమాధుల మీద విద్యుత్ స్తంభాలు వెంటనే తొలగించాలి

**ఇబ్రహీంపట్నం, 18 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, నంది వనపర్తి మాదిగల స్మశాన వాటిక లో ఎటువంటి సమాచారం లేకుండా మాదిగ పూర్వీకుల సమాధుల మీద విద్యుత్ స్తంభాలు పాతిన విద్యుత్ అధికారుల మీద చర్యలు తీసుకొని వెంటనే అక్కడి నుండి స్తంభాలను తొలగించాలని ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏ డి ఈ) సీత రాములు కి వినతి పత్రం అందజేసిన వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి యంజాల అంజయ్య, ముఖ్య సలహాదారులు ముచ్చర్ల వెంకట్ రమణ, అంబేద్కర్ యూత్ ప్రచార కార్యదర్శి పంది వంశీ. ఏ డి ఈ సీతారాములు స్పందిస్తూ వెంటనే యాచారం ఏఈ కి చెప్పి తొలగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో తొలగించకపోతే విద్యుత్ అధికారుల మీద యాచారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించడం జరిగిందని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య తెలిపారు.



# సంపాదకీయం

## పరాభవనామ ఉగాది !

కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర- పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ష పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్మ అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్ ' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవు తుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్ల పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పనులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

# సెలెస్టియల్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు

**రాజన్న సిరిసిల్ల నేషనలిస్ట్ వాయిస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లో ఉన్న సెలెస్టియల్ హై స్కూల్లో కరస్పాండెంట్ శ్రీ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సరంను పురస్కరించుకుని ముందస్తు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, సమిష్టిగా బ్రహ్మదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీపి, కారం, చేదు, ఉప్పు, వగరు, పులుపు అనే షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసిన ఉగాది పచ్చడి, భక్షాలు, పులిహోరలను నైవేద్యంగా సమర్పించారు. అలాగే పంచాంగ శ్రవణం కార్యక్రమం కూడా నిర్వహించబడింది.తరువాత ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉగాది పచ్చడి సేవించి, భక్షాలు, పులిహోరను ఆనందంగా ఆస్వాదించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, “యుగాది అంటే యుగానికి ఆది, అంటే ఒక కొత్త యుగం ప్రారంభమని అర్థంఅని అన్నారు.ఇది నూతన తెలుగు సంవత్సర ఆరంభాన్ని సూచించే పర్వదినం” అని తెలిపారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులుతీపి (చెరకు), కారం (మిరియాలు), చేదు (వేపపువ్వు), ఉప్పు (ఉప్పు), వగరు (మామిడికాయ), పులుపు (చింతపండు)మన జీవితంలోని ఆనందం, బాధ, కోపం, భయం, ఆశ్చర్యం, విచారం వంటి భావోద్వేగాలను సూచిస్తాయని పేర్కొన్నారు. జీవితం లో సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాల్సిన అవసరాన్ని ఈ పండుగ తెలియజేస్తుందని అన్నారు.అలాగే ఉగాది సందర్భంగా ఇళ్లను శుభ్రపరచి, ముగ్గులతో అలంకరించి, కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పచ్చడి సేవిస్తూ ఆనందంగా పండుగను జరుపుకోవడం తెలుగువారి సంప్రదాయం అని పేర్కొన్నారు. ఈ పండుగ తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఐకమత్యమే బలం

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంగా ఉండాలని, అలా ఉన్నప్పుడే మనం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతామని నెమలి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు ఎం రామాంజనేయులు వనమా చిన్న అనంతరామయ్యలు అన్నారు. మనం కరంచంద్ మోహన్ దాస్ గాంధీ, పొట్టి శ్రీరాములు వారసులమనీ, మన నీతి, నిజాయితీలే మనని ముందుకు తీసుకుపోతాయని అన్నారు, ఏ ప్రభుత్వం వచ్చినా మన ఆర్యవైశ్యుల అండదండలు ప్రభుత్వానికి ఇస్తున్నామని, దాతలు కూడా ఎక్కువ శాతం మంది మనలోనే ఉన్నారని అన్నారు, అలాగే ఆర్యవైశ్యులకు, గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ పొన్నం అశోక్ గౌడ్ కు ఘనంగా సన్మానం

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**

తొలిసారిగా రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గా గెలిచిన తర్వాత పొన్నం అశోక్ గౌడ్ కరీంనగర్ జిల్లా కోర్టు కు వచ్చిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యం లో జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశ మందిరంలో బుధవారం పొన్నం అశోక్ గౌడ్ నీ శాలువ, పూల బొకే లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన న్యాయ వాదులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. బార్ కౌన్సిల్ కోసం కృషి చేస్తున్నట్లు దానికోసం మీరంతా వెంట ఉండాలని కోరారు. అనంతరం పలువురు న్యాయవాదులు అశోక్ గౌడ్ నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ బాధ్యులు భుక్య రజనీస్, కొత్త ప్రకాశ్, కె శంకర్, సృజన్, గౌతం రాజ్, సీనియర్ న్యాయవాదులు పి ప్రభాకర్ రావు, పి సజన్ కుమార్, పెంచల లక్మన్ రావు, కూర శ్రీనివాస్ రెడ్డి, గంజి స్వరాజ్ బాబు, బి నర్సింహా రెడ్డి, పి వేణు గోపాల్, ఉప్పుల అంజన్ కుమార్, టి పవన్, పి రాజన్న, కె శ్రీనివాస్, వి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.



# కనిపించే దైవలే తల్లితండ్రులు గుడిరేవులో పాద పూజ

**దండేపల్లి మార్చ్-18(నేషనలిస్ట్ వాయిస్ )**

మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అంటూ గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానమిచ్చే సంస్కృతి మనది. అందుకే తల్లిదండ్రుల ఒడిలో ఎప్పటికీ గుర్తెరిగి ఉండటానికి , విద్యార్థుల్లో నైతిక విలువలు , తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు పెద్దలపట్ల గౌరవం పెంపొందించడానికి గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో అమ్మ నాన్న ఆశీర్వాదం పేరుతో తల్లిదండ్రులకు విద్యార్థులచే పాదపూజ చేపించడం జరిగింది.జన్మనిచ్చిన అమ్మానాన్నలే దేవుళ్లతో సమానమని ఉపాధ్యాయులు చేసిన కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకం అని తల్లిదండ్రులు తెలియజేశారు. జన్మనిచ్చిన ప్రత్యక్ష దైవం అనే విషయాన్ని విద్యార్థుల మదిలో పదిలంగా దాచుకునేలా దిశనిర్దేశం చేశారు. విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలు కడిగి, పాదపూజ చేసి పసుపు. కుంకుమ పెట్టి , పండ్లు అందజేసి ఆశీర్వాదం తీసుకుని మాతృత్వపు మమకారాన్ని చాటారు. ప్రపంచాన్ని పరిచయం చేసిన తల్లిదండ్రుల విలువ వెలకట్టలేనిదని సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించారు. తల్లిదండ్రుల ఆశయం మేరకు బాల్యం నుంచి భవిష్య త్తుకు బాటలు వేసుకోవాలని నాటికలు, ప్రదర్శనతో వివరించారు. ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బుచ్చన్న మాట్లాడుతూ త్యాగాలతో పిల్లల భవిష్యత్తు నిర్మించే తల్లిదండ్రులు పిల్లల నుంచి కోరుకునేది ప్రేమ, ఆదరణ, అత్మీయ పలకరింపు.. యాంత్రిక జీవనంలో కొరవడుతున్నవి. ఇవే ఆర్థిక, సామాజిక పరిస్థితుల ప్రభావం. మరే కారణమైనా తల్లిదండ్రులు భారమనే భావన పెరుగుతోంది. అనడానికి పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వృద్ధాశ్రమాలే నిదర్శం అని చివరి దశలో పిల్లలు, మనుమలు, మనమరాళ్లతో సందడిగా గడపాల్సిన వారు ఒంటరవు తున్నారనీ ఇలాంటివి రూపుమాపడం కొరకే అమ్మ నాన్న ఆశీర్వాద కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయురాలు శ్యామల , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ధనలక్ష్మి తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రంజాన్ ప్రార్థన స్థలాలను సందర్శించిన సీపీ గౌష్ ఆలం

## భద్రతా ఏర్పాట్లపై అధికారులకు కీలక ఆదేశాలు

**కరీంనగర్: నేషనలిస్ట్ వాయిస్**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమీషనరు గౌష్ ఆలం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్శనలో భాగంగా సీపీ నగరం లోని ఈ క్రింది ప్రధాన ప్రాంతాలను సందర్శించారు. సాలెహ్ నగర్ ఈద్గా , సప్తగిరి కాలనీ ఈద్గా, కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ ముందుగల ఈద్గాలతోపాటు పలు ప్రార్థనా స్థలాలను సీపీ సందర్శించారు. సందర్శన అనంతరం సీపీ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు జరిగే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈద్గాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈద్గాల వైపు వచ్చే రహదారులలో ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు, అవసరమైన చోట ముందస్తుగా రూట్ డైవర్షన్ (దారి మళ్లింపు) చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ ఏసీపీని ఆదేశించారు. స్థానిక కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీ వెంట స్థానిక ఏసీపీలు, సీఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పథకం కు ఉచితంగా స్తంభాలు మరియుమీటర్లు అందజేయాలని విద్యుత్ ఏ ఈ వినతి పత్రం

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**

జగిత్యాల జిల్లాలో రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసినటు నలభై అయిదు ఇంటి నిర్మాణం లకు సంబంధించిన వాటికి గ్రామంలో ముప్పది వరకు వివిధ స్థాయిల్లో పూర్తి కావస్తున్నా తరుణములో వాటికి విద్యుత్ మీటర్లు ఉచితంగా ఇవ్వాలని మరియు వారి వారి ఇంటి నిర్మాణంముల వరకు విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో వెంటనే వారి వారి ఇంటి నిర్మాణం ముల వరకు విద్యుత్ స్తంభాలు వేయాలని మరియు వాటికి వైయిరింగు చేయాలని వెంటనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అందరికీ ఉచితంగా విద్యుత్ మీటర్ల ను అందచేయలని ఈ రోజు గ్రామ ఎనిమిదో వార్డ్ సభ్యులు బుస గంగా మల్లయ్య మరియు మూడవ వార్డ్ సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ లు కలిసి రాయికల్ విద్యుత్ ఏ ఈ నవీన్ గారిని కలిసి వారికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అనుమల్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు




# పోలీస్టేషన్ల పనితీరులో నాణ్యతకు శిక్షణే మార్గం

## వనపర్తి జిల్లా డిసిఆర్బీ డిఎస్పీ బాలాజీ నాయక్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ రికార్డు నిర్వహణ, కేసుల నమోదు పై స్పష్టమైన మార్గదర్శకాలు పోలీస్టేషన్ రైటర్ల పనితీరులో నాణ్యత పెంపుకు శిక్షణ. జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో బుధవారం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ, బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో స్టేషన్ రైటర్ల పనితీరుపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు వంటి కీలక అంశాలలో పోలీస్ స్టేషన్లో రైటర్లకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ రైటర్ వ్యవస్థే ప్రధాన ఆధారం అని స్పష్టం చేశారు. ప్రతి కేసు నమోదు, ప్రతి రికార్డు నిర్వహణ చట్టబద్ధంగా, ఖచ్చితంగా ఉండాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు న్యాయం అందే ప్రక్రియలో స్టేషన్ రైటర్ల పాత్ర అత్యంత కీలకమని, చిన్న పొరపాటు కూడా పెద్ద సమస్యలకు దారితీస్తుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి రైటర్ బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసుశాఖ పై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతి దశలో నాణ్యత, క్రమ శిక్షణ తప్పనిసరి అని, శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిసిఆర్బి ఎస్సై తిరుపతి రెడ్డి, ఐటీ కోర్ ఎస్సై నరేష్, పోలీస్ స్టేషన్లో రైటర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# సర్పంచ్ కోర్స అలివేలు అధ్యక్షతన సాధారణ సమావేశం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 18, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం:ఈరోజు చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, కొరస అలివేలు అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది దానిలో భాగంగా పంచాయతీలో ఉన్న అంతర్గత రహదారుల సమస్య, డ్రైనేజీ సమస్య, మంచినీటి బోరు సమస్య, కల్వర్టుల సమస్య గ్రామపంచాయతీ కొత్త బిల్డింగ్ గురించి నర్సరీ గురించి వివిధ సమస్యలపై పాలకవర్గం తీర్మానం చేయడం జరిగింది నిధులను బట్టి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తీర్మానించనైనది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్, వార్డు సభ్యులు కోండ్రు సురేష్, కొండ్రు సాయమ్మ, శెట్టి సౌభాగ్యం మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి డిమాండ్

**నేషనలిస్ట్ వాయిస్ రాయికల్, మార్చి 18:**

రాయికల్ మండల వ్యాప్తంగా మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రాయికల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో మొక్కజొన్న క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ. 2,400 ఉండగా, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు బయట ప్రైవేట్ వ్యాపారులకు రూ. 1,700 నుండి రూ. 1,800 మధ్యలో అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రతి రైతు క్వింటాల్‌కు సుమారు 600 రూపాయల మేర భారీగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకుంటూ రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని, ప్రభుత్వం స్పందించి తక్షణమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతులు మరింత ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు నాయకులు పాల్గొన్నారు....



# ప్రతి ఒక్కరికీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ఖమ్మం జిల్లా ప్రజలందరికీ , జిల్లా కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తెలుగు నూతన సంవత్సరం లో రాష్ట్రం, కుటుంబాలు సమృద్ధిగా, సంతోషంగా, ఐక్యంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ నిబద్ధతో ఉంటుందని, గాంధీజీ ఆదర్శాల మార్గంలో మనందరికీ ఆరోగ్యం, సమృద్ధి, శాంతి కలగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఉగాది పచ్చడి తీపి లాంటి కొత్త ఆశలు, అవకాశాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో నిండి ఉండాలి అని ఆకాంక్షించారు.

# త్రివేణి లో ఘనంగా పంచాంగ శ్రవణం త్రివేణి పాఠశాలలో ఉగాది

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**

పండుగ సందర్భంగా ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఉదయమే పాఠశాల ఆవరణలో పూజానంతరం పురోహితులు మరియూ గణితశాస్త్ర అధ్యాపకులు మరింగంటి కాశ్యపాచార్యులు పంచాంగ శ్రవణం చేయించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి ప్రసాదంగా ఇచ్చారు ఈ సందర్భంగా పురోహితులు ఉగాది పండుగ యొక్క ప్రాశస్త్యం మరియు షడ్రుచులు ఏ విధంగా మానవ జీవితానికి ప్రతీకలుగా ఉంటాయి అనే అంశాలను వివరించారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉగాది పండుగ మన పండుగలలో మొదటిదని ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలో వచ్చే అన్ని ఒడిదుడుకులను సానుకూల దృక్పథంతో స్వీకరించి ఉన్నత మానవులుగా ఎదగాలని విద్యార్థుల పట్ల ఆయన ఆకాంక్షను వ్యక్తం ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని,అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ,ఈ ఉగాది అందరి జీవితంలో అద్భుతమైన ఫలితాలను ఇవ్వాలని ఆకాంక్షిస్తూ అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జి సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# మండల గ్రామ ప్రజలకు నూతన ఉగాది శుభాకాంక్షలు



**నేషనలిస్ట్ వాయిస్ చిన్న శంకరంపేట మార్చి 18:-**

2025 సంవత్సరానికి వీడ్కోలు నేటి నుండి ఉగాది పండుగ సందర్భంగా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామ ప్రజలకు మన్నె సంగం జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ యువ నాయకుడు భాను ప్రసాద్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు మండల ప్రజలు అష్టైశ్వర్యాలతో ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు ప్రజలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు

# శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకల బలపరీక్ష శిబిరం

**నేషనలిస్ట్ వాయిస్ రాయికల్ మార్చి18**

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ సత్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో బుధవారము ఉచిత ఎముకల బలపరీక్ష శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, గ్రామంలోని 12 మంది వార్డు సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ వైద్య శిబిరంలో ఆర్‌ఎంపీ వైద్యులు సమీర్, గంగాధర్, రామకృష్ణ (బండి), దేశవేణి శ్రీను, పాలడుగు లింగారెడ్డి పాల్గొని గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. మొత్తం 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.గ్రామ పెద్దలు గన్నె రాజిరెడ్డి, స్వామి రెడ్డి, బొమ్మెన ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమానికి సహకరించి శిబిరం సజావుగా జరిగేందుకు తోడ్పడ్డారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ రాజేష్ నాగమణి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.




# ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**




తెలుగు ప్రజల ముఖ్యమైన పండుగ ఉగాది సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతోషం కలగాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుం దని పేర్కొన్నారు. కొత్త సంవత్స రాన్ని సరికొత్త ఆశయాలు, లక్ష్యాలతో ప్రారంభించి విజయాలను సాధించాలని తెలిపారు. రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న ఆయన, ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మనిషి జీవితంలోని సుఖదుఃఖలు, విజయాపజయాలను సూచిస్తాయని వివరించారు. ప్రతి పరిస్థితిని సమానంగా స్వీకరించే ధైర్యం, సహనం మనలో పెంపొందాలని తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో ఆనందం, సౌభాగ్యం నెలకొనాలని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగి, సమాజ అభివృద్ధి దిశగా కృషి చేయాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 18**

నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధి 3వ వార్డు లకినేనిగూడెం గ్రామానికి చెందిన తీగల పాపయ్య (76) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మరణించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పాపయ్య మరణ వార్త తెలుసుకున్న 3వ వార్డ్ కౌన్సిలర్ సామ సుజాత-యాదవ రెడ్డి బుధవారం భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం తక్షణ ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కళ్లెం సురేందర్ రెడ్డి,పాశం నర్సిరెడ్డి,చొప్పరి నరసింహ ఎల్ఐసి,కారింగు బిక్షం గౌడ్, కళ్లెం సైదులు రెడ్డి,చొప్పరి దశరథ,కారింగు రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్కార్‌కు ఉన్నత న్యాయస్థానంతో కోలుకోలేని దెబ్బ

వెలుగుమట్లలో పేదలకు అండగా నిలిచి విజయం సాధించిన బిజెపి.

బిజెపి పోరాటానికి తలొగ్గిన ప్రభుత్వం.

వెలుగుమట్ల భూదాన్ భూములపై ఉన్నత న్యాయస్థానం .


రాష్ట్ర అధ్యక్షులు, నాయకుల ఉద్యమాలకు దక్కిన ఫలితం.

వెలుగుమట్ల బాధితుల పక్షాన నిలబడి సర్కార్ మెడలు వంచిన కమలనాథులు.

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18.**

ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూములలో పేదల పాలిట అశనిపాతంగా మారిన రాష్ట్ర ప్రభుత్వ అరాచకాలపై భారతీయ జనతా పార్టీ చేసిన వీరోచిత పోరాటం ఫలించిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. దశాబ్ద కాలంగా ఆ భూముల్లో నివసిస్తున్న పేదల ఇండ్లను నిర్దాక్షిణ్యంగా కూలగొట్టి వారిని నడిరోడ్డుపై పడేసిన అధికారుల అమానుష చర్యలను ముక్తకంఠంతో ఖండించిన కాషాయ దళం బాధితుల పక్షాన నిలబడి న్యాయస్థానం మెట్లు ఎక్కినట్లు ఆయన పేర్కొన్నారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇవ్వాల్సిందేనని ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వానికి కోలుకోలేని దెబ్బ తగిలిందని నిరాశ్రయులైన పేదలకు మహా విజయం దక్కిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. వెలుగుమట్ల వినోబా నవోదయ కాలనీలో భూదాన్ భూముల్లో కొనసాగుతున్న కూల్చివేతలను తక్షణమే ఆపివేసి యథాతథ స్థితి కొనసాగించాలని ఉన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించిందని నెల్లూరు కోటేశ్వరరావు స్పష్టం చేశారు. కేవలం 311 మందికే కాకుండా అక్కడ ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్క బాధితుడికి ఇళ్ల స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయాలని సర్కారును ఆదేశించిందని గుర్తుచేశారు. 31 ఎకరాలకు పైగా ఉన్న భూదాన్ భూమిలో పాఠశాల భవనాల నిర్మాణం పేరిట ఫిబ్రవరిలో అధికారులు జరిపిన విధ్వంసంపై భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిందని ఆయన వివరించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరపురాజు రామచంద్ర ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా తీసుకొని ఖమ్మం వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమానికి రూపకల్పన చేశారని తెలిపారు. పార్టీ జాతీయ నాయకులు మాజీ మంత్రి ఈటల రాజేందర్ హుటాహుటిన వెలుగుమట్ల గ్రామాన్ని సందర్శించి బాధితులకు కొండంత



భరోసా కల్పించారని జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని చర్చకు తీసుకెళ్లారని ఆయన కొనియాడారు. ఇళ్లు కోల్పోయిన వారిలో అత్యధికులు బడుగు బలహీన గిరిజన వర్గాలకు చెందిన వారు కావడంతో గిరిజన కమిషన్ సభ్యులు జాట్రోత్ హుస్సేన్ నాయక్, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు తదితరులు స్వయంగా రంగంలోకి దిగి అధికారులను నిలదీశారని నెల్లూరు కోటేశ్వరరావు వివరించారు. క్షేత్రస్థాయిలో పోరాటాలతో ఆగకుండా భారతీయ జనతా పార్టీ న్యాయ విభాగం ద్వారా బాధితుల పక్షాన గట్టి వాదనలు వినిపించిందని ఆయన తెలిపారు. ఫలితంగా ఖమ్మం జిల్లా పాలనాధికారికి రెవెన్యూ అధికారులకు ఉన్నత న్యాయస్థానం తీవ్ర స్థాయిలో మొట్టికాయలు వేసిందని అసలైన లబ్ధిదారులను గుర్తించి వారికి తిరిగి గూడు కల్పించాల్సిందేనని చారిత్రక తీర్పునిచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీయేనని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని నెల్లూరు కోటేశ్వరరావు ఆ ప్రకటనలో తేల్చిచెప్పారు.

# రంజాన్ ముబారక్!

- రంజాన్ మాసం శాంతి, సేవ, సహనం యొక్క సందేశం
- కరకగూడెంలో ముస్లిం సోదర సోదరీమణులకు "ఈద్ కా తోఫా" కిట్లు అందజేసిన MRO

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 18, పినపాక ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పండుగ కానుకగా ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ కా తోఫాలను అందజేసింది ఈ సందర్భంగా ఈరోజు కరకగూడెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో 75 ఈద్ కా తోఫా కిట్లను ముస్లిం సోదర సోదరీమణుల కోసం ముస్లిం పెద్దలకు అందజేసిన వీ=హా వట్టం కాంతయ్య, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అనంతరం వారు మాట్లాడుతూ,రంజాన్ మాసం అనేది కేవలం ఉపవాసాల కాలం మాత్రమే కాదు ఇది శాంతి – సేవ – సహనం మరియు మానవత్వాన్ని పెంపొందించే పవిత్ర సమయం అని, ఈ నెలలో మనం ఆకలి విలువను తెలుసుకుంటాం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలనే మనసును పెంచుకుంటాం అని పేర్కొన్నారు.. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముస్లిం సోదర సోదరీమణుల పండుగలను గౌరవిస్తూ, వారి ఆనందంలో భాగస్వామ్యం అవుతుందనీ,అందుకే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ కా తోఫా కిట్లను అందజేస్తూ, ప్రతి కుటుంబంలో సంతోషం నిండాలని ఆకాంక్షిస్తుందని అన్నారు.. అలాగే ముందుగా పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ముస్లిం పెద్దలు సజ్జాద్ హుస్సేన్, పఠాన్ యాకూబ్,పఠాన్ అక్బర్,అబ్దుల్లా, సలీం,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..



# 9వ బ్లాక్ బోర్ కు నూతన మోటార్ బిగించిన సిద్దిక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం: మండలం పువ్వాడ నగర్ గ్రామం లో డబల్ బెడ్‌రూం నందు వాసులకు 9 వ బ్లాక్ వాసులకు సంబంధించిన బోరు ఉండి మోటార్ లేనందున గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ దృష్టికి రాగ వెంటనే స్పందించిన సర్పంచ్ సిద్దిక్, కార్యదర్శి మహేష్ ,నూతన మోటార్ బిగించడం జరిగింది. ఈ సందర్భంలో వార్డ్ మెంబెర్ ధోనవాన్ సురేందర్,దారావత్ వినోద్,జరీన,కాంపాటి ప్రభుదాస్, వడ్లకుంట శివ, ఇస్మాయిల్, విజయ, శారద, ఆఫ్రూజ్ డబల్ బెడ్‌రూమ్ వాసులు పాల్గొన్నారు. 1వ బ్లాక్, 2వ బ్లాక్





# టి ఎల్ ఐ ఎఫ్ పద్ధతి లో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ లో వెన్నెముక సమస్యలకు మెరుగన్న వైద్యం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**

ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన కందుల సూరమ్మ వయసు 55 సంవత్సరాలు అత్యంత తీవ్రమైన వెన్నుపూస నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ కు వచ్చిందని వెంటనే ఎక్స్రే తీసి ఎం ఆర్ ఐ స్కానింగ్ చెయ్యగా వెన్నుపూస ముందుకు జారి నరాలు బలహీనతగా మారాయని గుర్తించి ఆమెకు చాలా మెరుగైన పద్ధతి లో టి ఎల్ ఐ ఎఫ్ ( ట్రాన్స్ఫర్నల్ లంబా ఇంటర్ బాడీ ఫీజనల్ సర్జరీ ) ని చేసి జారిన వెన్నుపూసను యధావిధి స్థానానికి తీసుకొచ్చి ఫిక్స్ చేశామని అన్నారు . ఈ సర్జరీలో నరాలు డ్యామేజ్ అయే పరిస్థితులు ఏర్పడతాయి సమ్ టైం ఆ నరాల్లో ఉండే బలం తగ్గిపోతుందని అన్నారు . ఎక్కువ శాతం ఒంగి లేదా బరువు పనులు చేసే వారికి ఈ సమస్య వస్తుందని దీనివలన డే బై డే పనులు చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు . అత్యంత క్లిష్టమైన వెన్నెముక సమస్యల పరిష్కారంలో కూడా డాక్టర్ మదుకిరణ్ ఎంతో నమ్మకమైన వైద్యులు . గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం ( రివషన్ సర్జరీస్ ) , వెన్నెముకలో పలుచోట్ల ఎముకలను అతికించడం (మల్టీ – లెవెల్ ఫ్యూషన్స్) , తీవ్రమైన వెన్నెముక గాయాలు మరియు కణితుల (తుమర్స్ ) వంటి కేసులను ఆయన సమర్ధవంతంగా నిర్వహిస్తారు . ఆపరేషన్ కంటే ముందే కంప్యూటర్ సహాయంతో చేసే ప్లానింగ్, ఆపరేషన్ సమయంలో నరాలకు హాని జరగకుండా చూసి 'న్యూరో– మానిటరింగ్' వంటి పద్ధతుల ట్రీట్మెంట్ చేస్తారన్నారు .సంక్లిష్టమైన వెన్నెముక వైకల్యాల శస్త్రచికిత్స సవరణ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ కెర్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నారు . సింగపూర్లోని ఎన్ యూ ఎహె ఎస్ తో సహా ప్రముఖ అంతర్జాతీయ సంస్థలలో శిక్షణ పొంది స్కోలియోసిస్ సవరణ , మోషన్ ప్రిజర్వింగ్ వెన్నెముక ప్రక్రియలు మరియు నొప్పిని, కోలుకునే సమయాన్ని మరియు శస్త్రచికిత్స ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే హై–ప్రిసిషన్ మినిమల్లీ ఇన్వాసివ్ టెక్నిక్స్లో చేసిన కృషికి విస్తృత గుర్తింపు పొందారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు , బాలకృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .




# శేరిపల్లి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువ నాయకుడు భాను ప్రసాద్ ఉగాది సంస్కృతి సంప్రదాయానికి ప్రతిబింబం


**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట మార్చి 18 బుధవారం**



నార్సింగ్ మండల పరిధిలోని శేరిపల్లి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన మన్నె సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ యువ నాయకుడు రాయిని భాను ప్రసాద్ శ్రీ పరాభ నామ సంవత్సర తెలుగు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు షడ్రుచుల కలయికతో తీయని అనుభూతి షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చల్లోని ఆరు రోజులు తీపి కారం చేదు ఉప్పు వగరు పులుపు ఇవన్నీ మన జీవితంలోని ఆనందం బాధ కోపం భయం ఆశ్చర్యం ప్రచారం నువ్వంటే ఎన్నో అనుభూతులను రుచి చూస్తాం జీవితంలో సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలి .ఇది ప్రకృతి పండుగ శీతాకాలం ముగిసి అప్పుడప్పుడే వసంత రుతు మొదలయ్యే సమయం చెట్లు చిగురించి కోయిలల కృతహాలాలతో పకృతి కొత్త అందాన్ని సంతరించుకుంటుంది ఈ పండుగను కుటుంబ సమేతంగా సాంప్రదాయ బద్ధంగా బంధుమిత్రులతో బంధుమిత్రులతో ఆనందంగా ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పసిడి పంటలతో ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో ఉండాలి అందరి భాగస్వామ్యంతోనే భవిష్యత్తులో అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు పడతాయి

# కొత్త సంవత్సరానికి శుభారంభం ఉగాది

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 18**



కొత్త సంవత్సరానికి సాంప్రదాయ శుభారంభంతెలుగు ప్రజల జీవితంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో ఒకటి ఉగాది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకునే ఈ పండుగతో తెలుగు నూతన సంవత్సరానికి శ్రీకారం చుడతారు. ప్రతి ఇంటా ఆనందోత్సాహాలతో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఉగాది రోజు ఉదయం లేచి ఇంటిని శుభ్రం చేసుకొని మామిడి తోరణాలతో అలంకరించడం ఆనవాయితీ. కొత్త బట్టలు ధరించి దేవుడికి పూజలు నిర్వహిస్తారు.

### ఉగాది పచ్చడి:

వేపపువ్వు (చేదు),బెల్లం (తీపి),చింతపండు (పులుపు),మామిడికాయ (వగరు),కారం,ఉప్పు వంటి ఆరు రుచులతో (షడ్రుచులు) పచ్చడి చేస్తారు. ఇది జీవితంలో కష్ట–సుఖాలు, దుఃఖ–సంతోషాలను సమదృష్టితో స్వీకరించాలనే సత్యాన్ని బోధిస్తుంది.

### పంచాంగ శ్రవణం:

కొత్త సంవత్సరం ఎలా ఉండబోతుందో,రాశి ఫలాలు, పండుగలు,వర్షాలు తెలుసుకోవడం కోసం దేవాలయాల్లో పండితులచే పంచాంగ పఠనం చేయిస్తారు. గ్రామాలు,పట్టణాల్లో పండితులు కొత్త సంవత్సర ఫలితాలను వివరించి ప్రజలకు మార్గదర్శనం చేస్తారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉగాది పండుగ మన సంస్కృతి,సంప్రదాయాల ప్రతీకగా నిలుస్తూ ప్రతి ఒక్కరికీ కొత్త ఆశలు, ఆశయాలు నింపుతుంది. ఈ పర్వదినం అందరికీ సంతోషం,శాంతి,సమృద్ధి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటారు.

### విందు వంటకాలు:

ఉగాది పండగ రోజు పూర్ణాల బొబ్బట్లు,పులిహోర వంటి వివిధ రకాల వంటకాలు చేసుకుని సంతోషంగా కుటుంబ సభ్యులు పిల్లలు,పెద్దవారు ఆనందోత్సవాలతో గడుపుతారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వేడుకగా తెలుగు సంవత్సరాది ఉగాది

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18:**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో తెలుగు సంవత్సరాది పర్వదినం శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పంచకట్టు, చీరకట్టు, లంగా ఓని తెలుగు సాంప్రదాయ దుస్తులలో మురిసిపోయారు. తొలుత సూర్య భగవానుడికి, ప్రకృతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేశారు. అనంతరం విద్యార్థులందరికీ ఉగాది పచ్చడి అందించారు. పాఠశాలను సాంప్రదాయకరంగా మామిడాకులు, కొబ్బరాకులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనంతరం పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయ పర్వదినాలలో ఉగాది పర్వదినం తొలి రోజులలో వచ్చే పర్వదినమని, ఈ పర్వదినాన్ని తెలుగు సంవత్సరాదిగా తెలుగు లోగిళ్లలన్నింటిలో జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ పర్వదినం రోజు నాటికి ప్రకృతి మాత నూతన శోభను సంతరించుకుంటుందని తెలిపారు. ఈ తెలుగు సంవత్సరాదిని శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరంగా పిలుస్తారు. 60 సంవత్సరాల తెలుగు సంవత్సరాల లో 33వ తెలుగు సంవత్సరం ఈ పరాభవనామ తెలుగు సంవత్సరాన్ని ప్రస్తుతం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. తెలుగువారి కుటుంబాలు అన్నింటిలో నూతన శోభ వెల్లివిరియాల అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నకిలీ వస్తువుల పట్ల వినియోగదారులకు అవగాహన అవసరం

జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్ పర్సన్ ఎస్.శ్రీలత

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

నకిలీ వస్తువుల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు సమయంలో నాణ్యత పరిమాణం బట్టి పరిశీలించాలని జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్ పర్సన్ ఎస్.శ్రీలత అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్ పర్సన్ ఎస్.శ్రీలత ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోదారులు కొనుగోలు సమయంలో వస్తువు నాణ్యత పరిమాణం ఉత్పత్తి గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. వినియోగదారులు వస్తు సేవలో లోపాలపై తమ ఫిర్యాదును రెండు సంవత్సరాల లోగా తెలియజేయాలని అన్నారు. ఈ జాగృతి పోర్టల్ లో ఫిర్యాదును ఫైల్ చేయాలని తెలిపారు. జరిగిన నష్టం రసీదులు తదితర వివరాలన్నీ పొందుపరుస్తూ ఎంత నష్టపరిహారం కోరుతున్నారనే వివరాలు తెలియజేయాలని పేర్కొన్నారు. వినియోగదారుల కమిషన్ నుండి నోటీసు పంపిన 30 రోజుల్లోగా సంబంధిత సంస్థ సమాధానం ఇవ్వాలని తెలిపారు. 50 లక్షల రూపాయల లోపు ఫిర్యాదులు జిల్లా పరిధిలో, రెండు కోట్ల రూపాయల లోపు రాష్ట్ర కమిషన్ పరిధిలో ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ డీఎం రజనీకాంత్, వినియోగదారుల ఫోరం నాయకులు, ఎన్జీవోల బాధ్యులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**చిట్యాల మార్చి 18 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**



చిట్యాల మండలంలోని షెడ్యూల్ కులాల స్వయం ఉపాధి కల్పన కోసం రుణాలను మంజూరు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో జయశ్రీ కోరారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మార్గదర్శకాలు జారీ చేశారు అని తెలిపారు దరఖాస్తుదారులు ఈనెల23వ తేదీలోగాహ్ట్ttps://tgobmms.cgg.gov.in సైట్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారుని వార్షికాదాయం రూ. లక్ష 50 వేలకు మించవద్దని తెలిపారు. ఆధార్, రేషన్, కులము, ఆదయ ధ్రువీకరణతో మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# ఉగాది సందర్భంగా ఉత్సాహంగా కబడ్డీ పోటీలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న తాలూకా స్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి (బీఆర్ఎస్) బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి వచ్చిన బీరం హర్షవర్ధన్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి వెంకట్రావమ్మ చిన్నరెడ్డి, ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు, పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ మైదానానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులతో కరచాలనం చేసి, వారిని పరిచయం చేసుకున్నారు. స్వయంగా కబడ్డీ ఆడుతూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని రేకెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడలు నిర్వహించడం ద్వారా ప్రజల మధ్య ఐక్యత పెంపొందుతుందని, అన్యోన్యత బలపడుతుందని అన్నారు. ఆధునిక కాలంలో సంప్రదాయ క్రీడలు కనుమరుగవుతున్న నేపథ్యంలో కబడ్డీ వంటి ఆటలను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. యువతకు విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరమని, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని కొల్లాపూర్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలు మార్చి 18 నుండి 20 వరకు జరుగుతాయి. విజేతలకు మొదటి బహుమతిగా రూ.30,000 నగదు మరియు షీల్డ్, రెండవ బహుమతిగా రూ.15,000 నగదు మరియు షీల్డ్ ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, పుష్పలత, రామన్ గౌడ్, గజ్జె ఈదన్నయాదవ్, గోవింద్ శ్రీధర్ రెడ్డి, కేశిరెడ్డి చిన్నారెడ్డి, పసుపుల రంజిత్ కుమార్, ఉగ్ర నరసింహ, పరిమళ ప్రకాష్, దేగ శేఖర్, ఆర్ఎంపీ కృష్ణ, బ్రహ్మం, గుండెపు శివారెడ్డి, చిన్నమరూర్ సర్పంచ్ శంకర్, తగరం కుర్మయ్య, వడ్డేమాన్ రామకృష్ణ, వెలగొండ సర్పంచ్ శరత్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, దాడి శివరాం రెడ్డి, కేత పాగ మధు, కేతపాగ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.







# హిరాసుక్క జయంతి విజయవంతం చేయాలి

## జిల్లా అధ్యక్షులు పెందోర్ తిరుపతి

**దండేపల్లి మార్చ్ -18(నేషనలిస్ట్ వాయిస్ )**

పర్ధన్ పురోహిత్ సంఘం ఆధ్వర్యంలో 21-శనివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే గోండి ధర్మగురు శ్రీశ్రీశ్రీ సద్ గురు హిరాసుక్క మహారాజ్ జయంతి ఉత్సవాల ను విజయవంతం చేయాలనీ జిల్లా పర్ధన్ పురోహిత్ సంఘం అధ్యక్షులు పెందోర్ తిరుపతి అన్నారు బుధవారం అయన మంచిర్యాల జిల్లా పర్ధన్ ప్రజల గ్రామాలను సందర్శించి గ్రామస్తులతో సమావేశమై పర్ధన్ జాతి ఖ్యాతి జీవన శైలి విధానం మారాలంటే అందురూ ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని అన్నారు మన పర్ధన్ జాతి కీ ఈ హిరాసుక్క జయంతి పెద్ద పండగ అని దీన్ని ఘనంగా నిర్వహించడం లో అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈసందర్భంగా సాయంత్రం దండేపల్లి మండలం మ్యాదరిపేట గ్రామంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం పర్ధన్ పురోహిత్ సంఘం సభ్యులు ఉదవ్ మోతిరామ్ సోయం కిషన్ మాడవి దేవారావు అచ్యుత్ రావు అరుణ్ కుర్సెంగా గణేష్ లక్ష్మణ్ ఆత్రం ప్రసాద్ బిము కిరణ్ సంజీవ్ శ్రీకాంత్ ఉయిక శ్రీకాంత్ టీమ్మ పూరషోత్తం దేవుబాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ముగిసిన ఎన్ ఎస్ ఎస్ శిబిరం

## పాల్గొన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్: డాక్టర్ ఎం. వెంకటరమణారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 18**

నల్గొండ జిల్లా చండూరు ప్రభుత్వా డిగ్రీ కళాశాల నుండి ఎన్ ఎస్ ఎస్ శిబిరంలో భాగంగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి శిబిరం బుధవారం ముగియడం జరిగింది.స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వెంకటరమణారెడ్డి హాజరయ్యారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలని,సేవతో పాటు,విద్యాలో కూడా అభివృద్ధి చెందాలని తెలియజేయడం జరిగింది. అనంతరం వాలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్,పిఓ డాక్టర్ ఐతరాజు శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ ఉజ్జిని ఉషా అనిల్ రావు,ఉప సర్పంచ్ వినోద్ రెడ్డి గుండ్రపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, కళాశాల సిబ్బంది బాలసైదులు,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,పద్మజ, జ్యోతి,సంధ్యా, ప్రమీల,సునీత,వెంకన్న తో పాటు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.







# దీక్షకుంట గ్రామంలో మత్తు పదార్థాలపై పోలీస్ కళా బృందం వారి ప్రదర్శన

## డ్రగ్స్ వలన యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదు

**నెక్కొండ 18 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

మండలంలోని దీక్షకుంట గ్రామంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పోలీస్ వారి కళా బృందం చే ప్రదర్శన కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సై మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు ప్రమాదాలు, సీసీ కెమెరాలు, సైబర్ క్రైమ్స్, యూటీజింగ్, మత్తు పదార్థాల నియంత్రణ, బెల్టు షాపులు, గుడుంబా నియంత్రణ, షిటీమ్స్, మూఢ నమ్మకాలు, గుట్కా, గంజాయి, ఆన్ లైన్ గేమ్ మొదలైన వాటిపై నాటిక ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆన్ లైన్ గేమ్ ఆడిన, బాల్య వివాహాలు జరిపిన వెంటనే 100 నెంబర్ కు డయల్ చేయాలని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోకూడదని అన్నారు. తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా సామాజిక అంశాలపై సైబర్ క్రైమ్స్ పాటల ద్వార, నాటికల ద్వారా 1930 సైబర్ టోల్ నంబర్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు ఆపద సమయంలో వందకు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జమాండ్ల భూలక్ష్మి, పోలీస్ కళాబృందం ఇంచార్జి వరంగల్ హెడ్ కానిస్టేబుల్ విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, నారాయణ, పూల్ సింగ్, శ్రీనివాస్, విక్రమ్ రాజు, చిరంజీవి నెక్కొండ పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 20వ వార్డులో లయన్స్ క్లబ్ ,గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్ల పంపిణీ

## వికలాంగుడు కి ట్రై సైకిల్ ను అందజేసిన..

## మున్సిపల్ చైర్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళి కృష్ణా

## 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యామ్ బాబు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18 వైరా**









వైరా మున్సిపాలిటీ పరిధిలో 20వ వార్డులో లయన్స్ క్లబ్ ,గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా పలువురు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ, వికలాంగుడు కి ట్రై సైకిల్ ను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళి కృష్ణా బుధవారం వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యామ్ బాబు తో కలిసి అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైరా క్లబ్బుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్స్ అందిస్తున్నామని ఆమె తెలిపారు కులాలకు మతాలకు అతీతంగా సేవలందించటమే క్లబ్లల ధ్యేయం అని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలాపుల్లారావు సెక్రటరీ కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

## వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

## ప్రజల సహకారంతో శాంతి భద్రతల బలోపేతం

## పండుగ వేళల్లో అప్రమత్తత అవసరం ఎస్పీ

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**




తెలుగు నూతన సంవత్సరం పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబంలో సుఖ శాంతులు, ఐశ్వర్యం, సుభిక్షం నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలు సురక్షితంగా, ఆనందంగా పండుగను జరుపుకోవాలని, ముఖ్యంగా రహదారి భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. పండుగ సందర్భాల్లో అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులను మరింత నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ ఉగాది పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఎస్పీ గారు హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.

# చందంపేట సరస్వతి పుత్రుడు క్రితిక్ సాధించిన నూతన రికార్డ్

## ఉమ్మడి మెదక్ జిల్లా నవోదయలో జిల్లాలో 68వ ర్యాంక్ ఎంపికైన తొలి విద్యార్థి

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట మార్చి 18 బుధవారం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని చందంపేట గ్రామానికి చెందిన సరస్వతి పుత్రుడు క్రితిక్ సాధించిన నూతన రికార్డ్ ఉమ్మడి మెదక్ జిల్లాలో నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో 68వ ర్యాంకు సాధించి గ్రామం నుంచి నవోదయకు ఎంపికైన తొలి విద్యార్థి గా రికార్డ్ సృష్టించాడు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు ఇతర విద్యార్థులు గ్రామ ప్రజలు రెడ్డి బోయిన క్రితిక్ ను అభినందించారు.

# సామాన్యుల జీవితాల్లో ఉగాది కొత్త వెలుగులు నింపాలి

## ప్రకృతి మార్పుల స్ఫూర్తితో సామాజిక మార్పు రావాలి

## షడ్రుచుల సమ్మేళనం జీవిత గమనానికి ఆదర్శం

## తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్**

**ప్రతినిధి 18.**



కొత్తగూడెం వచ్చే నూతన వసంతం సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతిలో వచ్చే మార్పుల వలె సామాజిక వ్యవస్థలో కూడా సానుకూల మార్పులు రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతాయని, అదే స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతి గొప్ప సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సోదరభావాన్ని పెంపొందించేవిగా ఉండాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

- నెంబర్ ప్లేట్ సరియైన పత్రాలు లేకుండా ఇసుక లోడింగ్ చేయకూడదు

- ఇసుక లోడింగ్ క్వారీ కూలీలకు ట్రాక్టర్ యజమానులకు పలు సూచనలు - ఎస్సై సతీష్

**చిట్యాల మార్చి 18 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలంలోని కాల్వపెల్లి ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే కూలీలకు మరియు ట్రాక్టర్ యజమానులకు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ పలు కీలక సూచనలు జారీ చేశారు. క్వారీ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలని స్పష్టం చేశారు. నిర్దేశిత సమయం: ప్రభుత్వ నిబంధనల మేరకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్లకు ఇసుక లోడింగ్ చేయాలి. నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక పోయరాదు. ప్రతి ట్రాక్టర్‌కు స్పష్టమైన నెంబర్ ప్లేట్ ఉండాలి. ట్రాక్టర్ యజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలి. అలాగే డ్రైవర్ల వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. మైనర్లు ఎవరైనా ట్రాక్టర్ నడిపినట్లు తెలిస్తే, సదరు వాహన యజమానులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



అతిక్రమించి అక్రమంగా లేదా సరైన పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే అట్టి ట్రాక్టర్లపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు మరియు ప్రభుత్వ నిబంధనల అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# తడిచెత్త పొడిచెత్త వేరుచేయడంపై అవగాహన

**నేషనలిస్ట్ వాయిస్ రాయికల్ మార్చి 18**

రాయికల్ పట్టణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్ బత్తిని మహేశ్వరిలు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తవ్విన సిసి రోడ్లు పరిశీలించారు. డ్రైనేజీ పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని నాగరాజు, మచ్చ శేఖర్, బత్తిని భూమయ్య, రాజేష్, బొద్దుల శివ, వార్డు అధికారి సుష్మ, ఆర్పి శ్యామల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ డీజిల్ కుంభకోణంపై విచారణ జరిపించాలి

కర్నే బాబురావు డిమాండ్ సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ ట్రక్కులు నుండి డీజిల్ కుంభకోణం జరిగిందని వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపించాలి దోషులపై చర్యలు తీసుకోవాలి

ఎస్ ఓ టు జి ఎం బి. శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేత

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 18,పినపాక ప్రతినిధి.**

మణుగూరు బ్లాస్టింగ్ విభాగం ఎస్ఎంఎస్ ప్లాంట్ లో డీజిల్ కుంభకోణం జరిగిందని వస్తున్న ఆరోపణలపై ఎంక్వయిరీ జరిపించి వాస్తవాలను వెలుగులో కి తేవాలని ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సామాజిక సేవకులు కర్నే బాబురావు ఏరియా ఎస్ ఓ టు జి ఎం బి. శ్రీనివాస్ చారి కి బుధవారం నాడు వినతి పత్రం అందజేసినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా బ్లాస్టింగ్ విభాగం ఎస్ఎంఎస్ ప్లాంట్ ట్రక్కులు రామగుండం సరఫరా చేస్తున్నారనీ. ు+ 28 ు 1576 నెంబర్ గల ట్రక్కు మార్చి 12 గురువారం 58 లీటర్లు, మార్చి 14 శనివారం 75 లీటర్లు దొంగతనం చేసిన ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు ఈ ట్రక్కులకు సెన్సార్ ట్రాకింగ్ యాంకర్ ఉండడం వల్ల ప్లాంట్ మేనేజర్ కి మెసేజ్ వెళ్లడంతో ఈ నిజం బయటపడుతుందనీ ఈ ఆరోపణలపై శాఖ పరమైన విచారణ జరిపించి ఆరోపణలు నిజమైతే ఈ డీజిల్ కుంభకోణం వెనుక ఉన్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చర్యలు చేపట్టాలని కోరారు అదేవిధంగా సంబంధిత ప్రైవేట్ సంస్థకు చెందిన సూపర్వైజర్ పై కూడా గతంలో కూడా ఆరోపణలు ఉన్నాయనీ దీనికి సంబంధించి గతంలో కూడా ఏరియా జిఎంకి లిఖితపూర్వక ఫిర్యాదు కూడా చేసి ఉన్నాననీ వాస్తవాలను పరిశీలించి దొంగతనాలు నివారించాలని అవసరమైతే సింగరేణి విజిలెన్స్ విభాగం ద్వారా విచారణ చేపట్టాలని కోరారు. సెక్యూరిటీ విభాగం సెల్ ఫోన్ టెక్నాలజీ వాడుతుంటే దొంగలు శాటిలైట్ ఫోన్ టెక్నాలజీ ఉపయోగించుకుని దొంగతనాలు చేసే స్థాయికి అప్డేట్ అయ్యారని ఆయన వాపోయారు అసలే ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న సింగరేణి సంస్థను కాపాడుకోవడం కోసం పటిష్టమైన దొంగతనాల నివారణ కొరకు పారదర్శకంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా ఆయన ఆ వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.



# షెడ్యూల్డు కులాల నిరుద్యోగ యువతకు దుకాణాల అద్దె అవకాశాలు

**పెద్దపల్లి జిల్లా, మార్చి 18 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

షెడ్యూల్డు కులాల నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ముందుకు వచ్చింది. రామగుండం నియోజకవర్గ పరిధిలో నివసించే అర్హులైన యువతీ యువకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో, రామగుండం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో నిర్మించిన దుకాణ సముదాయాన్ని అద్దెకు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ దుకాణాలను స్వంత పెట్టుబడితో చిన్న వ్యాపారాలు ప్రారంభించాలనుకునే నిరుద్యోగులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని యువత తమ జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని సూచించారు. అభ్యర్థులు కలెక్టర్ కార్యాలయం, పెద్దపల్లి లోని ఎస్సి కార్పొరేషన్ కార్యాలయం (రూమ్ నం. 225, మొదటి అంతస్తు) నుండి దరఖాస్తు ఫారంలను పొందవచ్చు. పూర్తిగా నింపిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ లోపు సమర్పించాల్సి ఉంటుంది. అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు మొబైల్ ఫోన్ ద్వారా సమాచారం అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ పథకం ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇది దోహదం చేస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఐటీసీ ఉద్యోగి తోకల రమేష్ కు స్వర్ణ నంది ఉగాది పురస్కారం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 18, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన తోకల రమేష్ మరో అవార్డు,స్వర్ణనంది ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. మొగిలి & ఎన్.ఎస్. ఎంటర్టైన్ మెంట్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక "స్వర్ణనంది "ఉగాది పురస్కారానికి గాను వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వహకులు మొగిలి గుణకర్, నాగసాయిలు తెలియజేస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఒక కవి, రచయిత, గాయకుడుగా మాత్రమే కాకుండా, ప్రాచీన జానపద కళ అయిన కోలాటం లో ప్రముఖ మాస్టారుగా గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటిని కొత్త తరాలకు పరిచయం చేయడంలో చేస్తున్న ప్రశంసనీయమైన సేవలు,ప్రత్యేకంగా మహిళల సాధికారత కోసం ఉచితంగా కోలాటం శిక్షణ ఇచ్చి వారి ప్రతిభను వెలికితీసి, వేదికలపై ప్రదర్శించే అవకాశాలను కల్పించిన విధానం, సమాజిక, కళా,సాహిత్య రంగాలలో వారు చేస్తున్న విస్తృత సేవలకు గాను ఉగాది బంగారు నంది పురస్కారం-2026 కు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత,మాస్టర్ తోకల రమేష్ ను ఎంపిక చేసినట్లు ,ఈ నెల 22న ఆదివారం ఎన్. ఎస్. పి క్యాంపు లోని రామగిరి పంక్షన్ హాల్ ఖమ్మం నందు ప్రముఖుల చేతుల మీదుగా అందజేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవార్డుకు తోకల రమేష్ ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు,తోటి ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు రావడం పట్ల తోకల రమేష్ మాట్లాడుతూ ఈ పురస్కారం నాపై మరింత బాధ్యత పెంచిందని, ఎంపిక చేసిన కమిటీవారికి,నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

- ఏడుగురి అరెస్ట్ 3500 నగదు స్వాధీనం

**చిట్యాల, మార్చి 18, నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**



చిట్యాల మండల పరిధిలోని జూకల్ గ్రామంలో బుధవారం సాయంత్రం అక్రమంగా జూదం (పేకాట) ఆడుతున్న స్థావరంపై దాడి చేసి చింతపాక ఆంజనేయులు మొలుగురి అశోక్ బండారి రాజు బండారి తరుణ్ బండారి సురేష్ కొమ్మూరి కుమార్ కీర్తి అశోక్ ఏడుగురు వ్యక్తులను చిట్యాల పోలీసులు అరెస్ట్ చేశారు వివరాల్లోకి వెళితే జూకల్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు 'మూడు ముక్కలాట' ఆడుతున్నారనే నమ్మకమైన సమాచారం మేరకు, చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. పోలీసులను చూడగానే నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకు: ₹3,500/-నగదు 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకుంటున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకోవద్దని తీవ్రంగా హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా జూదానికి పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు

# ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు "తొలిమెట్టు" బలంగా ఉండాలి

ఆటపాటలతోనే అత్యుత్తమ బోధన..

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

పిల్లల భవిష్యత్తుకు ప్రీ-ప్రైమరీ దశ ఎంతో కీలకమని, ఆ దశలోనే బలమైన పునాది వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. ఆటపాటల ద్వారా చిన్నారులకు ఆసక్తికరంగా విద్యను బోధిస్తూ, వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కరీంనగర్‌లోని మల్కాపూర్ ప్రీ-ప్రైమరీ స్కూల్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ, వారి ఆటపాటలను ఆసక్తిగా గమనించారు. పిల్లలతో కలిసి నవ్వుతూ, వారిని ప్రోత్సహించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న బొమ్మలు, ఆట వస్తువుల గురించి వివరాలు తెలుసుకుని, చిన్నారులకు ఇలాంటి సౌకర్యాలు మరింత పెంచాలని సూచించారు. ఆటపాటలతో చదువు నేర్పడం వల్ల పిల్లల్లో ఆసక్తి పెరిగి, సులభంగా అర్థమవుతుందని తెలిపారు. అనంతరం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్, విద్యార్థులతో మాట్లాడి వారి చదువు స్థాయిని పరిశీలించారు. బోధన విధానంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు.



# కమిషన్ల కోసం చెక్‌డ్యాంల నిర్మాణం ఇసుక దోపిడీకి మార్గం

రైతులకు బోనస్, సంక్షేమ పథకాలలో కాంగ్రెస్ ముందంజ

**పెద్దపల్లి జిల్లా, మార్చి 18 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్రంలో మాట ఇచ్చి తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు 100 లేదా 200 రూపాయల బోనస్ ఇస్తామని హామీలు ఇచ్చినా, అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. పెద్దపల్లి, హుజురాబాద్, ధర్మపురి నియోజకవర్గాల్లో రైతులకు బోనస్ ఇచ్చిన దాఖలాలు చూపాలని సవాల్ విసిరారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల ఖాతాల్లో నేరుగా రూ.155 కోట్ల బోనస్ జమ చేసిన ఘనత సాధించిందన్నారు. చెక్‌డ్యాంల నిర్మాణంపై మాట్లాడుతూ, సరైన డిజైన్ లేకుండా కేవలం కమిషన్ల కోసం నాసిరకం పనులు చేపట్టారని విమర్శించారు. 2014 నుండి 2023 వరకు నిర్మించిన అనేక చెక్‌డ్యాంలు ఎండాకాలంలో నిర్మించి, వర్షాకాలంలోనే కొట్టుకుపోయాయని తెలిపారు. చెక్‌డ్యాంల నిర్మాణం పేరుతో ఇసుక దోపిడీ జరిగిందని ఆరోపించారు. మానేరులు వంటి నదులపై నిర్మించిన ప్రాజెక్టుల్లోనూ నాణ్యత లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇక సంక్షేమ కార్యక్రమాల విషయానికి వస్తే, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పెద్ద పెద్ద హామీలు ఇచ్చినా, అమలు కాలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ గృహ నిర్మాణానికి తోడ్పడుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో సుమారు 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్ల వ్యయం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, జీరో వడ్డీ రుణాలు, ఇన్సూరెన్స్ పథకాలు తిరిగి ప్రవేశపెట్టామని చెప్పారు. డ్వాక్రా మహిళలకు మరణం సంభవించినప్పుడు రూ.2 లక్షల వరకు, ప్రమాదంలో మరణిస్తే రూ.10 లక్షల వరకు బీమా అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఇందిరా మహిళా క్రాంతి, మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని, డ్వాక్రా సంఘాలకు రుణాలు అందిస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

# అనుమతి లేకుండా నిర్మిస్తున్న పెట్రోల్ పంపు పనులను ఆపాలి

### పంచాయతీ సభ్యుల డిమాండ్

### పెట్రోల్ పంపు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు

### సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 18. నేషనలిస్ట్ వాయిస్ .**

హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై పెద్ద షాపూర్ వద్ద నిర్మిస్తున్న పెట్రోల్ పంపు కు అనుమతి ఎవరు ఇచ్చారని ఆ గ్రామ పంచాయతీ సభ్యులు ప్రశ్నించారు. గ్రామపంచాయతీ సభ్యులు పెల్లిమడుగు బాలకృష్ణ గౌడ్. పూర్ణ కుమార్. శాంతమ్మ యాదయ్య. నిర్మల హనుమంతు . పరమేశ్వరి పవన్. సుమలత మల్లేష్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై పెట్రోల్ పంపు పనులు జరుగుతున్న పంచాయతి అధికారులు అడ్డుకోకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. 111 జీవో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం జరుగుతున్న పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం పట్టించుకోవడంలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కట్టడాన్ని చూసి చూడనట్లు వదిలేయడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. దీనిపై గ్రామ సర్పంచ్ ఉద్యోగులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పంపు నిర్మాణానికి తాము ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతుంటే సంతోషించాలి కానీ అడ్డుపడకూడదని అన్నారు. పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తే గ్రామస్తులకు 10 మందికి ఉపాధి లభిస్తుందని గ్రామానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. రాజకీయాల కోసం గ్రామాభివృద్ధిని అడ్డుకోవద్దని సునీత సత్యనారాయణ గౌడ్ కోరారు.



# వ్యవసాయానికి బడ్జెట్లో రూ. 25 వేల కోట్లు కేటాయించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు : బండ శ్రీశైలం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 18**

వ్యవసాయానికి బడ్జెట్లోరూ. 25 వేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.బుధవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షత జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025- 2026లో వ్యవసాయ శాఖకు రూ.18,101 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ. 1, 657 కోట్లు కేటాయించిన పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టలేదన్నారు.వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం వలన రాష్ట్రంలోని 27 పరిశోధన కేంద్రాలు సరిగ్గా పనిచేయడం లేదని,20 దేశాలకు విత్తనాలు ఎగుమతి చేస్తున్న రాష్ట్రంలో ఈ పరిస్థితి ఇలా ఉండటం సరిగాదని పేర్కొన్నారు. వ్యవసాయ హార్టికల్చర్,పశు సంరక్షణ, విశ్వవిద్యాలయాలకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.నాణ్యతలేని విత్తనాల వలన రాష్ట్రంలో ఏటా 5,6 లక్షల ఎకరాల్లో పంట దిగుబడులను రైతులు నష్టపోతున్నారని, సర్టిఫైడ్ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. హార్టికల్చర్ శాఖలోని 600ల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వ్యవసాయ యాక్షన్ ప్లాన్ వివరాలతో పుస్తకంగా ప్రింట్ చేసి విడుదల చేయాలని కోరారు. హార్టికల్చర్ పంటలకు 25 లక్షల ఎకరాలు కేటాయించాలని,ఆ శాఖకు బడ్జెట్లో రూ 2000 కోట్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని,ఈ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. మార్కెట్ జోక్యం పథకానికి బడ్జెట్ నుండి రూ 5,000 కోట్లు కేటాయించాలని, యాంత్రీకరణకు బడ్జెట్లో రూ. 3,000లు కోట్లు కేటాయించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో ఎత్తిపోతల పథకాలకు శ్వేత పత్రం ప్రకారం నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులకు నిధులు, సమయం నిర్ణయించి పూర్తిచేయాలని ఆయన విన్నవించారు.పశు సంవర్ధక శాఖకు2023-2024లో రూ.2,035 కోట్ల బడ్జెట్ ఉండగా 2025-2026 నాటికి రూ 1657 కోట్లకు తగ్గిందని ఆ శాఖకు బడ్జెట్లో కనీసం రూ 5000 కోట్లు కేటాయించాలని ఆయన సూచించారు. నల్లగొండ జిల్లాలో డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు రంగారెడ్డి,శ్రీశైలం సోరంగ మార్గం పనుల అధిక



నిధులు కేటాయించి పెండింగ్ లో ఉన్నటువంటి పనులను వేగవంతం చేయాలని ఆయన అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు,మహబుబ్ నగర్ జిల్లాకు నీళ్లు ఎక్కువ పోయే విధంగా నల్లగొండ, రంగారెడ్డికి 3 టీఎంసీల నీరు తగ్గించే విధంగా ప్లాన్ చేశారని దీనివల్ల నల్లగొండ జిల్లాకు అన్యాయం జరుగుతుందని నల్లగొండ,రంగారెడ్డి, మహబుబ్ నగర్ జిల్లాల కు సమాన నీటి పంపిణీ చేయాలని ఆయన కోరారు.పట్టు పరిశ్రమకు కనీసం రూ.2,500 కోట్లు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ అనుబంధ రంగాలకు కూడా నిధులు కేటాయించాలని రైతులకు భరోసాగా నిలవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం,కొత్తపల్లి నరసింహ, ఈరటి వెంకటయ్య,బల్లెం స్వామి,గుయ్యని జంగయ్య, లక్ష్మమ్మ, యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భూక్య సంజీవ్ నాయక్, బాణోత్ హుస్సేన్ నాయక్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాము

### సేవాలాల్ సేన మండల అధ్యక్షులు మోహన్ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, సేవాలాల్ సేన వ్యవస్థపాక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్, మరియు రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ ల అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నాము అని సేవాలాల్ సేన మండల బాద్యులు మోహన్ నాయక్ అన్నారు.. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ... గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం, గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న నాయుకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం, నిర్భందించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని అన్నారు... సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన 2.5 కోట్ల రూపాయల నిధులను తక్షణమే విడుదల చేయాలనీ, గిరిజనులకు హామీలు ఇచ్చి చేతులు దులుపు కోవడం గిరిజన సమాజాన్ని మోసం చేయడమే అని అన్నారు... హైదరాబాద్ నగర నడిబొడ్డున సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఏర్పాటు పై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, దీనిపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం అడ్డుకోవడం సరికాదని అని అన్నారు.. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, ముందస్తు అరెస్టుల పేరుతో నాయుకులను వేదించడం మానుకోవాలని తక్షణమే అరెస్ట్ చేసిన గిరిజన నాయుకులను విడుదల చేయాలనీ, ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సేవాలాల్ సేన డిమాండ్ చేస్తోందన్నారు.. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన బిడ్డల ఆగ్రహానికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు..





# విద్యుత్ బస్ లు నేరుగా ఆర్టీసీ లకే ఇచ్చేలా విధానం మార్చాలంటూ సంతకాల సేకరణ

- ఆర్టీసీలో యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలి.
- 2021,2025 వేతన సవరణలను వెంటనే చేయాలి.
- 2017 వేతన అలవెన్స్ లను వెంటనే చెల్లించాలి.
- ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతలు అల్లంశెట్టి,తోకల డిమాండ్.

ఖమ్మం: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో భారీ సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.బుధవారం ఉదయం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు.దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటిని కేవలం 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు కేవలం కార్పోరేట్ శక్తులకు, యాజమాన్యాలకు మేలు చేస్తూ కష్టించి పనిచేసే సామాన్య కార్మికుల పొట్టలు కొడుతున్నాయన్నారు.తెలంగాణ ఆర్టీసీలో యూనియన్ల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని,2021 మరియు 2025 వేతన సవరణలు వెంటనే అమలు చేయాలని,2017 వేతన సవరణ అలవెన్సు లను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ విధానాల వల్ల ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సుల విధానం వల్ల ఆర్టీసీ కార్మికులు ఉనికినే కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యుత్ బస్సులన్నీ నేరుగా ఆర్టీసీ యాజమాన్యానికే ఇవ్వాలని అందుకోసం ప్రభుత్వాలు ఆర్టీసీలకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ నిలదొక్కుకుంటుంది అనుకుంటే,కొత్త గా వచ్చిన విద్యుత్ బస్సుల విధానం వల్ల సంస్థ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం హయాంలో ఇబ్బందులు పడ్డామని, ప్రస్తుత ప్రభుత్వంలోనూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా సకాలంలో అందకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అలాగే,కుటుంబ నియంత్రణ ఇంక్రిమెంట్లను రద్దు చేస్తూ సర్క్యులర్ విడుదల చేయడం పట్ల ఆయన తీవ్రంగా నిరసించారు. వెంటనే ఆర్టీసీ ఉద్యోగులందరికీ కుటుంబం నియంత్రణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఖమ్మం డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులు,కార్మికులు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో





ఉపాధ్యక్షులు బుగ్గవీటి లింగమూర్తి, బొక్క నాగిరెడ్డి,రాజనాల నాగ మల్లేశ్వరరావు,మల్లెబోయిన పెద్ది శ్రీను,సిహెచ్ వీరయ్య,జె.మన్మథరావు,ఆర్.వీ బాబు,బి.భాస్కర్,విశ్రాంత ఉద్యోగులు ఏ.ఎస్.రావు,జేవీలు, కే.ఎన్.చారి మరియు అవుట్ సోర్సింగ్ డ్రైవర్లు,కార్మిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మార్చి18)**

రంజాన్ పండుగ సందర్భంగా వెంకట్రావుపేట ఈద్గాలో జరుగుతున్న ఏర్పాట్లను మార్కజీ ఇంతేజామి కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించిన మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మెట్ పల్లి మార్కజీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు అఖ్తర్ జానీ,ఈ సందర్భంగా మైలారపు లింబాద్రి మాట్లాడుతూ రంజాన్ పండుగ కొరకు ప్రభుత్వం తరపున ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరికొన్ని ఎక్కువ నిధులు మంజూరు చేయించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకి ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీమ్,రెబ్బాస్ మహేష్, బత్తుల నరేష్, పందిరి రమేష్, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ రజాక్, కమిటీ సభ్యులు నదీమ్, ఖాలీద్, కలిమ్ జానీ, ఇంతియాజ్, రయిస్, కలీం బిల్డర్, చాంద్,మున్సిపల్ డి ఈ నాగేశ్వర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అల్లే సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**

బుధవారం నాడు స్థానిక సారథి నగర్ మసీదు నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు త్రీ టౌన్ ముస్లిం ప్రజలకు భారీ ఎత్తున ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖమ్మం కార్పొరేషన్ నాగండ్ల దీపక్ చౌదరి, నాళ్ళ సతీష్, బాణాల లక్ష్మణ్, కన్నం కృష్ణ, దానాల రమణ, పత్తి శీను,ప్రార్థనలో పాల్గొని ఇఫ్తార్ విందు ప్రారంభించి ఈ సందర్భంగా యువ నాయకుడు తుమ్మల యుగంధర్ నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ ముస్లిం సోదరులను ఉద్దేశించి హిందూ ముస్లింలందరూ సోదర సోదరీమణుల లాగా కలిసిమెలిసి ఉండాలని కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా బేధాభిప్రాయాలు లేకుండా సమాజంలో పరస్పర సహకారంతో ఉండాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ముందుగా రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసినారు కార్యక్రమాలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈ హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ మార్కెట్ డైరెక్టర్ లతీఫ్ నజీర్ బోజట్ల సత్యనారాయణ, ఆసిఫ్ శశిముద్దీన్ బెల్లంకొండ వాసు దొబ్బల సురేష్ బుడిగం వెంకట్రావు దొబ్బల సౌజన్య ఎస్ కే జహీర్ వారా వారశివ శాసనాల తరుణ్ సారంగపాణి మరియుముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు





# నర్కూడ సర్పంచ్ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ప్రపంచ దేశాల చూపు మోడీ వైపు ఉన్నదని పేర్కొన్న ప్రకాష్ గౌడ్






**శంషాబాద్. మార్చ్ 18. నేషనలిస్ట్ వాయిస్ .**

నర్కూడ గ్రామ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లింలకు ఖర్జూర పండ్లు తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు . ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన శేఖర్ యాదవ్ ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రజలందరూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఇఫ్తార్ విందులు మతసామరస్యాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి క్రమశిక్షణతో మెలిగే వారికి దైవం ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రకాష్ గౌడ్ అన్నారు. రంజాన్ పండుగ వేళ ప్రపంచంలో ముస్లింలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి ఇబ్బందులు త్వరలో తొలగిపోవాలని ఆయన ఆశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాలన్నీ భారత ప్రధాని నరేంద్ర మోడీ వైపు చూస్తున్నాయని ప్రశంసించారు. ఏ మాట కా మాట చెప్పుకోవాలి నరేంద్ర మోడీ హయాంలో భారతదేశం శాంతి భద్రతలతో వర్ధిల్లుతున్నదని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ముందుకు సాగుతున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. మండల సీనియర్ నాయకులు కోడిగంటి చంద్రారెడ్డి. దూడల వెంకటేష్ గౌడ్. పాలమాకుల సర్పంచ్ కోటేష్ గౌడ్. సంజయ్ యాదవ్. నజిరుద్దీన్. మిట్టు. బంగారం కుమార్. హీరే కార్ శివాజీ. చందన వెల్లి శ్రీనివాస్. గౌతమి అశోక్ నీరటి మహేష్. నీరటి కృష్ణ. అశోక్. గౌస్ అలీ బేగ్. ముకిద్ పటేల్. తాజ్ బాబా. నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గిరిజన ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ అధ్యక్షులు భూక్యా భిక్షపతి రాథోడ్

ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలి పాలేరు గిరిజన ప్రెసిడెంట్ భూక్యా భిక్షపతి రాథోడ్ ఆకాంక్ష

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**



తెలంగాణ రాష్ట్ర గిరిజన ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ అధ్యక్షులు పాలేరు గిరిజన ప్రెసిడెంట్ భూక్యా భిక్షపతి రాథోడ్ పాలేరు నియోజకవర్గ ప్రజలకు,బుధవారం రాష్ట్ర ప్రజలకు 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలె జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భూక్యా భిక్షపతి రాథోడ్ పునరుద్ఘాటించారు. రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని ఆయన రాష్ట్ర నిరుపేద ప్రజలకు రైతన్నలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ కోరుకున్నారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్ రహదారిని తనిఖీ చేసిన గోల్కొండ జోనల్ కమీషనర్ ముకుంద్ రెడ్డి

**హైదరాబాద్: నేషనలిస్ట్ వాయిస్**

గుడిమల్కాపూర్ మార్కెట్ రహదారిని గోల్కొండ జోనల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి తనిఖీ చేశారు. బుధవారం ఉదయం మెహిదిపట్నం డిప్యూటీ కమిషనర్ దశరథ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మార్కెట్ రోడ్డుతో పాటు పరిసరాలను పరిశీలించారు. మార్కెట్ పరిసరాల్లో పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ,రహదారి నిర్వహణ రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ లో మధ్యలో చెత్త చెదారం వేయకుండా కట్టుదిట్టం చేయాలన్నారు. మొక్కలతో అందంగా తీర్చిదిద్దాలని, దెబ్బతిన్న రోడ్లను సక్రమంగా నిర్వహించి గుంతలు లేకుండా చూడాలనీ ఆదేశించారు.వీటితో పాటుగా రాత్రి వేళల్లో ప్రయాణికుల భద్రత దృష్ట్యా, వెలగని వీధి దీపాలను వెంటనే పునరుద్ధరించాలని, మార్కెట్ ప్రాంతంలో వ్యర్థాలు పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్య పనులను పర్యవేక్షించి, పరిశుభ్రతను మెరుగుపరచాలని అధికారులనుఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ దశరథ్ డీడీ (యూబీడీ), ఎస్ఈ , డీసీ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.






## మద్దిశెట్టి సామేలు ఆరోగ్యం పట్ల ఆందోళన నివాసంలో పరామర్శించిన ఎన్సీపీ నాయకులు

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 18**

ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి జాతీయ కార్యనిర్వాహణ మండలి ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు ఆరోగ్యం బాగాలేదని తెలుసుకొని ఐదు జిల్లాలకు చెందిన జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జిలు, మండల అధ్యక్షులు మరియు కార్యదర్శులుబుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పొనక రామదాసు, పుట్టబంతి హరిబాబు, ఊకే వెంకన్న, ఈసం నాగలక్ష్మి, బిర్రు సామేలు, దనసరి సారమ్మ, ఈదుల్లా రవి, పలగాని శ్రీనివాస్ గౌడ్, సూరే సీతారాములు, కిన్నెర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు




## శ్రీ రాగా ప్లే & హై స్కూల్ లో అంగరంగ వైభోగంగా ఉగాది వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 18.**

స్థానిక కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని మేదరబస్తీలో గల శ్రీ రాగా ప్లే & హై స్కూల్లో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, రంగవల్లులతో అందంగా అలంకరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులతో హాజరై ఉగాది పండుగ ప్రత్యేకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. కొత్త సంవత్సరాన్ని సంతోషంగా, లక్ష్యాలతో ప్రారంభించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మల్లారపు. వర ప్రసాద్ మరియు కవితలు మాట్లాడుతూ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు రాంబాబు,సర్వేశ్వర రావు,రాజకుమార్, అనుషా, అన్నపూర్ణ,శ్రావణి మొదలగు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల నిర్వహకులు విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.







## శ్రీ సూర్యోదయ హైస్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మార్చి18)**

శ్రీ సూర్యోదయ హైస్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన పరాభావ నామ నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు హాజరై ఉగాది పచ్చడిని అందరూ ప్రసాదంగా స్వీకరించి షడ్రుచులను ఆస్వాదించి అందులో ఉన్న ఆరు రుచుల లాగే అందరి జీవితాల్లో ఆనందం వెల్లి వెరిసేలా వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.









## అమ్మాయిపల్లి గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమమే నా ధ్యేయం

సర్పంచ్ మాదగౌని కవితా ప్రభంజన్ గౌడ్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ శిథిలావస్తు పరిస్థితుల్లో ఉన్నది. సర్పంచ్ గా గెలిచిన వెంటనే వాటర్ ట్యాంక్ ని పరిశీలించి సంబంధించిన అధికారులకు స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లిన సర్పంచు మాధగని కవిత ప్రభంజన్ గౌడ్. గ్రామ సమస్యలు పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో అధికారులు తక్షణమే అమ్మాయి పల్లి గ్రామంలో ఉన్నటువంటి సమస్యను పరిశీలించి గ్రామానికి నీటి వసతి కల్పించేలా అవసరమైతే కొత్త ట్యాంక్ ని మంజూరు చేయాలని అధికారులకు తెలియజేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సూచన మేరకు రూరల్ వాటర్ సప్లై ఏఈ విశ్వనాథం మరియు లైన్మెన్ రామకృష్ణ, గ్రామానికి వచ్చి వాటర్ ట్యాంక్ ని పరిశీలించి అలాగే గ్రామంలో ఉన్నటువంటి రామాలయం గుడి దగ్గర బావి మరమ్మత్తులను కూడా చేయించాలని గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజనగౌడ్ సంబంధిత అధికారులకు తెలియజేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా గ్రామంలో నిరుపయోగంగా ఉన్నటువంటి రెండు మంచినీటి బోర్లు వాటికి కూడా పైపులైన్ ద్వారా వాటర్ ట్యాంక్ కి లేదా వీధులకు వెళ్లే పైప్ లైన్ గాని పైప్ లైన్ కనెక్షన్ చేయించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వేసవి కాలంలో గ్రామంలో నీటి కొరత లేకుండా సత్వర పరిష్కారం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విశ్వనాథం, లైన్మెన్ రామకృష్ణ, సత్యారెడ్డి, పెద్దిరెడ్డి, అనిల్ రెడ్డి, రాజేష్ రావు, వెంకటేష్ నాయుడు, తారాచంద్ గౌడ్, బచ్చలకూర వెంకటేష్, ఆంజనేయులు గౌడ్, గోవర్ధన్ గౌడ్, యువకులు పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.





# ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

శ్రీ పరాభవనామ సంవత్సరం పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి

అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 18.**



కొత్తగూడెం ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. బుధవారం ఆయన భద్రాద్రి జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి పులకించే ఈ వసంత కాలంలో ప్రారంభమయ్యే 'శ్రీ పరాభవనామ సంవత్సరం' రాష్ట్ర ప్రజలందరికీ పాడిపంటలతో పాటు సుఖసంతోషాలను అందించాలని కోరారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతుందని, అదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా తాను నిరంతరం శ్రమిస్తానని, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా పండుగను జరుపుకోవాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన వివరించారు.

# మహిళల సాధికారత కోసం అందరు కృషి చేయాలి





పురుషులతో సమానంగా రాణించే మహిళలు సమిష్టిగా కృషిచేయాలి

మహిళపై లింగవివక్ష చూపుతున్న క్షీణ సంస్కృతిని పారతోలుదాం

సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

గౌతంపూర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 18.**

చుంచుపల్లి కొత్తగూడెం మహిళలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ప్రగతి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో గౌతంపూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలకు మరింత గౌరవం పెరగాలని, మహిళల పట్ల వివక్షను రూపుమాపాలని, మహిళపై లింగవివక్ష చూపుతున్న క్షీణ సంస్కృతిని పారదోలెందుకు కలిసికట్టుగా పోరాడి మహిళల సాధికారతకు సహకరించాలన్నారు. ఏడు సార్లు లోక్‌సభ సభ్యురాలిగా గెలుపొందిన గీతా చటర్జీ లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు రెండింటిలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం చేసిన పోరాటం స్ఫూర్తితో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించినప్పుడే వివక్ష రూపుమాపబడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వివోఎ పద్మ, రత్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు, గౌతం పూర్ సర్పంచ్ కళ్యాణి, విద్యానగర్ సర్పంచ్ భూక్యా శాంతి, వసుంధర సుమంగళి షాపింగ్ మాల్ తాటిపల్లి శంకర్ బాబు దంపతులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, విద్యానగర్ ఎస్ కెటి జ్యువలరీ దోసపాటి క్రాంతి, డాక్టర్స్ సాగారిక, నేహా తదితరులు పాల్గొన్నారు.

# సూరారం లో ఘనంగా బండ్లు బోనాలు జరుగుతాయి సర్పంచ్ చిలుక నాగరాజు

గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట మార్చి 18 బుధవారం**



సూరారం గ్రామంలో దుర్గామాత దేవాలయం వద్ద ఘనంగా బండ్లు బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతాయన్న సర్పంచ్ చిలుక నాగరాజు ఉప సర్పంచ్ రావనబోయిన మల్లేశం, ప్రతి ఉగాదికి ఈ గ్రామంలో సాంప్రదాయ వద్దంగా వస్తుంది గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా ఉగాది శు భాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ ,ఉప సర్పంచ్ బోనాలు తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయంగా వస్తున్న హిందూ పండుగ బోనాల సంస్కృతి ప్రత్యేక ను సంతరించుకుంది మహిళలు కుండలలో బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో సమర్పిస్తారు ప్రధానంగా పోతరాజుల నృత్యలు శివసతుల పూనకాలు జాతర పండుగలలో ప్రధాన ఆకర్షణ ఆచార సాంప్రదాయాలకు తెలంగాణ సంస్కృతి ప్రత్యేక సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలుస్తుంది అన్నారు గ్రామంలో ప్రజలు పెద్దలు ప్రజా ప్రతినిధులు యువకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను.

# పాండేశ్వర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి భర్త పాండేశ్వర్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నానక్ రామ్ గూడాలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అదేరోజు మంగళవారం హాస్పిటల్ వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా బుధవారం పెబ్బేరు పట్టణంలో నిర్వహించిన పాండేశ్వర్ రెడ్డి అంత్యక్రియలల్లో పాల్గొన్నారు పాండేశ్వర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారుఖననం చేసే వరకు అక్కడే ఉన్నా ఎమ్మెల్యేమట్టి వేసి శ్రద్ధాంజలి ఘటించారు!! గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పండేశ్వర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కార్యక్రమంలో పెబ్బేరు వనపర్తి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు







# హెలిపాడ్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ హేమావతి

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్ ,,**

నంగునూరు మండలం నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ 22వ తేదీన సీఎం ప్రారంభం మరియు ఈనెల 19 గురువారం రోజు రాష్ట్ర మంత్రులచే రైతు మేళా ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కే. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం సంబంధిత అధికారులతో కలిసి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ కే హేమావతి హెలిప్యాడ్ ఏర్పాటు, బహిరంగ సభ ఏర్పాటు మరియు రైతు మేళా కోసం సిద్ధం చేస్తున్న 150 స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19వ తేదీన రాష్ట్ర మంత్రులు రైతు మేళా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక, మార్క్ ఫెడ్, ఫిషరీస్, నాబార్డ్, విజయ డైరీ, బ్యాంకర్స్, సహకార, వివిధ వ్యవసాయ టెక్నాలజీ సంస్థలు తదితర సంస్థలు మరియు శాఖలకు సంబంధించి 150 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ స్టాళ్లలో ఆయా శాఖల ద్వారా రైతులకు ఉపయోగకరమైన పరికరాలను, నమూనాలను మరియు లైవ్ స్టాకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. 19వ తేదీన ప్రారంభమై 22వ తారీకు వరకు కొనసాగనున్న ఈ రైతు మేళాలో ప్రతిరోజు 3000 నుండి 5000 మంది రైతులు సందర్శిస్తారని అందుకు అవసరమైన అన్ని ఏర్పట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులచే రైతు మేళాను ప్రారంభించడానికి అవసరమైన ఏర్పాట్లను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారని, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, ఆర్ అండ్ బి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు రవికుమార్, భూపాల్, తిరుపతి నాయక్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# దమ్ముంట ఎన్‌కౌంటర్ చేయండి

పోలీసులకు సవాల్..ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ హతం

బీహార్ చంపారణ్‌లో ఘటన

**పాట్నా,మార్చి18నేషనలిస్ట్ వాయిస్**

తనను ఎన్‌కౌంటర్ చేసేందుకు ప్లేసు, టైం చెప్పాలంటూ ఒక గ్యాంగ్‌స్టర్ పోలీసులకు సవాల్ విసిరాడు. తర్వాత పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఈ ఘటన బిహార్‌లోని చంపారణ్ జిల్లా మోతిహరి పట్టణ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రాంతంలో కుందన్ ఠాకూర్ కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్ అనేక నేరాలకు పాల్పడ్డాడు. దీంతో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. కొంతకాలంగా ఠాకూర్, అతడి గ్యాంగ్ అజ్ఞాతంలో ఉన్నారు. ఇటీవల ఠాకూర్ పోలీసులకు సవాల్ విసిరాడు. వారిని హెచ్చరిస్తూ ఆడియో సందేశాలు పంపాడు. ముఖ్యంగా చకియా పోలీస్ స్టేషన్ ఆఫీసర్‌కు నేరుగా హెచ్చరికలు జారీ చేశాడు. తనను పట్టుకునేందుకు ఎంత మంది పోలీసులు వచ్చినా వారి అంతుచూస్తానని, దమ్ముంటే ప్లేస్, టైం చెప్పాలంటూ సవాల్ విసిరాడు. తనను ఎన్‌కౌంటర్ చేయాలనుకుంటే ఎందరో పోలీసుల ప్రాణాలు పోతాయని హెచ్చరించాడు. పోలీసులు తన కుటుంబాన్ని వేధిస్తున్నారని, వాటిని ఆపకుంటే తాను కూడా పోలీసుల కుటుంబాల అంతు చూస్తానని వార్నింగ్ ఇచ్చాడు. తాను పారిపోవడం లేదని, ఎన్‌కౌంటర్‌లో ఎంతమంది పోలీసులైనా ఎదుర్కొంటానన్నాడు. ఇది హెచ్చరిక కాదని, సలహా మాత్రమే అని చెప్పుకొచ్చాడు. అయితే, అప్పటికే అతడి కదలికలపై నిఘా పెట్టిన పోలీసులకు తగిన సమాచారం అందింది. ఠాకూర్, అతడి అనుచరులు ఉన్న ప్రదేశం గురించి సమాచారం అందుకున్న ప్రత్యేక బృందం ఆ ప్రదేశాన్ని చుట్టుముట్టింది. ఈ క్రమంలో ఠాకూర్ గ్యాంగ్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. దీంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఇరుపక్షాల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక ఎస్టీఎఫ్ జవాన్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయాడు. తమ సహచరుడు మరణించినప్పటికీ పోలీసులు ఠాకూర్ అండ్ గ్యాంగ్‌కు వ్యతిరేకంగా కాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో కుందన్ ఠాకూర్‌తోపాటు మరో ఇద్దరు క్రిమినల్స్ కూడా హతమయ్యారు.

# ఎస్బీఐ లైఫ్ కార్యాలయంలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

**హుజూరాబాద్, మార్చి 18 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ పట్టణంలోని ఎస్బీఐ లైఫ్ కార్యాలయంలో బుధవారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్బీఐ లైఫ్ హుజూరాబాద్ డిఎస్ఎమ్ కొత్తపల్లి పైడయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, సిబ్బందికి ఉగాది పచ్చడి మరియు భక్షాలను అందజేశారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డిఎస్ఎమ్ పైడయ్య మాట్లాడుతూ.. ఎస్బీఐ లైఫ్ సంస్థ ప్రారంభమై ఈ ఏడాదికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు మెరుగైన బీమా సౌకర్యాలను అందించడంలో సంస్థ ఎప్పుడూ ముందుంటుందని, లబ్ధిదారులకు పాలసీ ఫలితాలను అందించడంలో ఇతర సంస్థల కన్నా మెరుగైన సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆదరణతో ఎస్బీఐ లైఫ్ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ లైఫ్ ట్రైనర్ కృష్ణవేణి, ఉద్యోగులు నాగరాజు, మహేందర్, పరుశురాం, దుర్గా శ్రీ మహాలక్ష్మి, రాజేష్, యూనిట్ మేనేజర్లు రమణాచారి, విష్ణు, సాయికిరణ్, నాగేశ్వర్, రమేష్ బాబు, రాజేష్, సురేష్, మల్లయ్య, సంపత్ కుమార్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వసూళ్లు ఖాయం..ఎంతనేది చెప్పలేను


## ఉస్తాద్‌పై దర్శకుడు హరీష్ శంకర్



ఈ ఉగాది 'ఉస్తాద్ ఉగాది'గా మారనుందని దర్శకుడు హరీష్ శంకర్ అన్నారు. అగ్రహీరో నుంచి పూర్తిస్థాయి కమర్షియల్ సినిమా వచ్చి చాలా రోజులవుతోంది. ఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. మిగతా సినిమాలకు ఉన్న టికెట్ రేట్లు మన సినిమాకు తెలంగాణలో రాలేదు. అందుకే ఇది ఎంత వసూళ్లు చేస్తుంది అని నేను చెప్పలేను. రూపాయి ఎక్కువ చేస్తుందా.. తక్కువ చేస్తుందా అని చెప్పలేను. కానీ, ఒక విషయం మాత్రం చెప్పగలను.. ఇది చూసిన తర్వాత 'ఇలాంటి సినిమా వచ్చి చాలా రోజులైంది' అని అందరూ అనుకుంటారు. పవన్ కల్యాణ్ నుంచి అభిమానులు ఏం కోరుకుంటారో అన్నీ ఇందులో ఉన్నాయి. నేను రికార్డులను మనసులో పెట్టుకోలేదు. ఎందుకంటే అవి విడుదల తేదీల ఆధారంగా ఉంటాయి. మనం ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలచినట్లు మార్చి 26న రావాల్సిన చిత్రం ఇప్పుడు విడుదలవుతోందని అన్నారు. సినిమా కలెక్షన్లు ఎప్పుడూ విడుదల తేదీ పైనే ఆధారపడి ఉంటాయి. సంక్రాంతికి వస్తే ఒకలా, సమ్మర్‌లో మరోలా.. ఏ సినిమా లేకపోతే ఇంకోలా.. ఇలా మారిపోతూ ఉంటాయి. అందుకే నేను రికార్డుల గురించి ఆలోచించట్లేదు. ఎక్కడా డబ్బు వృథా చేయకుండా ఈ సినిమాను తీశాను. ఎడిట్ చేయకముందు ఫస్ట్ హాఫ్ నిడివి 1.19 గంటలంతే. అందులో నుంచి ఫైల్‌లో కొంచెం తీసేశాం. సెకండ్ హాఫ్ కూడా అంతే తక్కువ నిడివి వచ్చింది. అందుకే నాకు ఎడిటింగ్ వర్క్ చాలా తక్కువ అయింది. పవన్ కల్యాణ్ వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. ఇక చివరి నిమిషంలో ఒక హీరోలాగా ఎంటర్ అయిన మా బావ తమన్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. అడగ్గానే 10, 12 రోజుల్లో పూర్తి చేశాడు. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఫస్ట్ తన గురించే మాట్లాడుకుంటారు' అని హరీశ్ శంకర్ అన్నారు.

# మార్చి 27న పెద్ది టీజర్ విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'పెద్ది'. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కావడానికి సిద్ధమవుతోంది. అయితే, ఇంకా షూటింగ్ మాత్రం కంప్లీట్ కాలేదు. రిలీజ్‌కు మరో ఆరు వారాల సమయం మాత్రమే ఉంది. మరి సినిమా అనుకున్న సమయానికి విడుదల అవుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో చిత్రబృందం షూటింగ్ పనుల్లో వేగాన్ని పెంచింది. తాజా సమాచారం ప్రకారం, సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. కేవలం మరో పది రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉందట. ఈ చివరి షెడ్యూల్‌లో కొన్ని కీలకమైన సన్నివేశాలతో పాటు, స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించబోతున్నారు. ఇక్కడితో పెద్ది షూటింగ్ కంప్లీట్ అయిపోయినట్టే. ఇదే స్పీడ్‌లో మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డే గిఫ్ట్‌గా పెద్ది టీజర్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. అక్కడి నుంచి బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్‌తో ప్రమోషన్స్ స్పీడ్ పెంచనున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ అయిన పాటలు సెన్సేషనల్ చార్ట్ బస్టర్ అయ్యాయి. అలాగే.. స్పెషల్ సాంగ్ కోసం రెహమాన్ అదిరిపోయే మాస్ బీట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ పాటలో చరణ్‌తో కలిసి స్టెప్పులు వేయడానికి ఇద్దరు స్టార్ హీరోయిన్లను రంగంలోకి దింపుతున్నాడట బుచ్చిబాబు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ఉస్తాద్‌పై పవన్ ఫ్యాన్స్‌లో ఉత్కంఠ

స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ ప్రస్తుతం,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అభిమానుల్లో ఆసక్తి కొనసాగుతోంది. ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయని చెప్పలేం. ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా ప్రేక్షకులకు ఓ మోస్తరుగా అనిపించిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ట్రైలర్‌లోని కొన్ని డైలాగులపై సోషల్ మీడియాలో విమర్శలు, ట్రోల్స్ కూడా వచ్చాయి. 'ఈ సినిమాను కాపాడేది పవనే' అన్న కామెంట్లు కూడా వినిపించాయి. అయితే ఈ విమర్శలను పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్దగా పట్టించుకోవడం లేదు. సోషల్ మీడియాలో హరీష్ శంకర్‌పై వచ్చే నెగటివ్ కామెంట్లకు వారు గట్టిగా కౌంటర్ ఇస్తూ దర్శకుడికి మద్దతుగా నిలుస్తున్నారు.

ఉస్తాద్ భగత్ సింగ్' ఒక రీమేక్ అనే ప్రచారం మొదలైన సమయంలో పవన్ ఫ్యాన్స్‌లో కొంత అసంతృప్తి కనిపించింది. అప్పట్లో హరీష్ శంకర్‌పై విమర్శలు కూడా వచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారినట్లు కనిపిస్తోంది. సినిమా విడుదలకు దగ్గరపడుతున్న వేళ అభిమానులు దర్శకుడికి పూర్తి మద్దతు ఇస్తున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కోసం హరీష్ శంకర్ ఎన్నేళ్లుగా ఎదురుచూశాడన్న విషయం కూడా అభిమానులకు తెలిసిందే. సుమారు ఐదేళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ అనుకున్నప్పటికీ వివిధ కారణాలతో ఆలస్యమైంది. మధ్యలో 'మిస్టర్ బచ్చన్' సినిమా కోసం కొంత సమయం వెచ్చించినా, మిగతా కాలం మొత్తం పవన్ సినిమా కోసం వేచి చూశారు. సినిమా ఫలితం ఎలా ఉంటుందన్నది పక్కన పెడితే, పవన్ అభిమానులను దృష్టిలో పెట్టుకుని 'ఉస్తాద్ భగత్ సింగ్'ను తెరకెక్కించాడనే నమ్మకం ఫ్యాన్స్‌లో కనిపిస్తోంది.




# షోలేను వందరెట్లు మించిన మూవీ

## 'ధురంధర్ 2' పై ఆర్జీవి రివ్యూ



'ధురంధర్ 2' కోసం ఎదురుచూస్తోన్న ప్రేక్షకుల్లో జోష్ పెంచుతూ.. వారి అంచనాలను రెట్టింపు చేసేలా పోస్ట్ పెట్టారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. 'ధురంధర్' మొదటిభాగం వచ్చినప్పటినుంచి వరుస పోస్ట్‌లతో చిత్రబృందంపై ప్రశంసలు కురిపిస్తోన్న ఆయన.. తాజాగా దీని రెండో భాగం చూసినట్లు వెల్లడించారు. 'రాత్రి 'ధురంధర్ 2' చూశాను. ఆడియో, విజువల్ అన్నీ కట్టిపడేసేలా ఉన్నాయి. ఇది కచ్చితంగా 'షోలే' సినిమా కంటే వంద రెట్లు అద్భుతంగా ఉంది. బాక్సాఫీస్ వసూళ్లు, సామాజిక ప్రభావం, సినిమాటిక్ గ్రామర్ పరంగా ఈ చిత్రం ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఇది మునుపటి సినిమా ప్రపంచాన్ని పూర్తిగా కనుమరుగు చేస్తుంది. 'మొఘల్-ఎ-ఆజం' వంటి గొప్ప చిత్రాల నుంచి ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నీ 'ధురంధర్ 2' ముందు కేవలం టీవీ సీరియల్స్ లాగే కనిపిస్తాయి. ఇది ఒక సినిమా మాత్రమే కాదు.. అంతుకుమించి. ఒక కొత్త సినిమాటిక్ అనుభూతినిస్తుంది. భారతీయ సినీ పరిశ్రమను ప్రపంచస్థాయికి తీసుకెళ్తుంది అని అన్నారు. దర్శకుడు ఆదిత్యధర్ ప్రతిభను ప్రశంచారు.






## నాగ్ వందో సినిమాను

# రా కార్తీక్ మెప్పించేనా

టాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. ఈ సినిమా విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రావడంతో దర్శకుడు రా కార్తిక్ పేరు ఇండస్ట్రీలో ట్రెండింగ్‌గా మారింది. ముఖ్యంగా ఈ సినిమా ఫలితం తర్వాత కింగ్ నాగార్జున అభిమానుల్లో కొంత గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. కారణం ఏమిటంటే, నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలిచే 100వ సినిమాను రా కార్తిక్ తెరకెక్కించనున్నాడు. 'మేడ్ ఇన్ కొరియా' చిత్రంలో భావోద్వేగాలు ఉన్నప్పటికీ కథలోని ఎమోషన్స్‌ను బలంగా చూపించడంలో దర్శకుడు కొంత వెనుకబడ్డారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో రా కార్తిక్ ప్రస్తుతం నాగార్జునతో కలిసి పనిచేస్తుండటం ఆసక్తికరంగా మారింది. నాగార్జున కెరీర్‌లో 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తిక్ ఈ సినిమాకు ఎలాంటి కథను సిద్ధం చేశారోనని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ 'మేడ్ ఇన్ కొరియా'కు వచ్చిన మిక్స్‌డ్ స్పందన తర్వాత అక్కినేని అభిమానుల్లో కొంత అనుమానం మొదలైంది. నాగార్జున వంటి సీనియర్ స్టార్‌కు 100వ సినిమా ఎంతో కీలకం కావడంతో కథ, దర్శకత్వం, నిర్మాణ విలువలు అన్నీ అత్యుత్తమంగా ఉండాలని అభిమానులు ఆశిస్తున్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656